స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సమీక్ష

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సంపుటి : 78 సంచిక 13 30-3-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-





ప్రభుత్వం నుంచి తమ ఆస్తులను రక్షించమని జనం కోరే దుర్గతి

భూఅక్రమాలతో కాంగ్రెస్ భూస్థాపితమౌతుందా?

రోజుకొక్కటిగా వెలుగులోకి వస్తున్న భూకుంభకోణాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేయనున్నాయన్న భీతి కాంగ్రెస్ వాదులందరిలో నెలకొంటున్నది. ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు గత కొంతకాలంగా తమ మొదటి పేజీని భూకుంభకోణాలకు కేటాయించాయి. ఇప్పటికి కొన్ని వందల అక్రమాలను బయట పెట్టాయి. ఇంకా వెలుగులోకి రావలసినవి ఎన్నో కన్పిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్వంత భూముల అక్రమాలతో మొదలైన ఈ ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతూనే వుంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమి అనేది ఒక్క సెంటు కూడా మిగలకుండా స్వాహా చేయడానికి ప్రభుత్వ పెద్దలు ఆరాట పడుతున్నారన్న నిజం జనం కళ్ల ముందు ఆవిష్కృతమౌతున్నది. వేలు, లక్షల కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వ నేతల అంతేవాసుల పరమై పోతున్నాయి. మరొక ప్రక్క ప్రజల ఆస్తులకు కూడా రక్షణ లేదన్న నిష్ఠుర నిజం జనాన్ని భయపెడుతున్నది. హైదరాబాద్ శివార్లలోని నాదర్‌గుల్ అనే గ్రామం మొత్తాన్ని ఒక కాంగ్రెస్ నాయకుడు ప్రపంచ స్థాయి ఆర్థిక సంస్థకు తాకట్టు పెట్టి, 800 కోట్ల రూపాయల అప్పు తెచ్చుకున్నాడన్న వార్త వీటన్నిటికీ పరాకాష్ట. మరొక ప్రక్క ఔటర్ రింగ్ రోడ్డులో, హుడా కార్యదర్శి చేతివాటం ప్రదర్శించారన్న నిజాన్ని పరోక్షంగా ధృవీకరించింది హైకోర్టు. ఆయన్ను రింగ్‌రోడ్డు పనుల నుంచి తప్పించమని ఆదేశించింది. ఒకరకంగా ఈ నిర్ణయం ప్రభుత్వాన్ని అభిశంసించడంతో సమానం. ఘట్‌కేశ్వర్ సమీపంలో, ఎన్నో ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు కొనుక్కున్న పేదల మీద ప్రభుత్వం భూసేకరణ అస్త్రాన్ని ప్రయోగించడం జంట నగరాలలోని



మద్రాసులో పేరొందిన నెల్లూరు వైద్యుడు డాక్టర్ సిఎంకె రెడ్డికి తమిళనాడు వైద్య విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) ప్రదానం చేసింది. వైద్య రంగంలో విద్యా వ్యాప్తి, నైతికతలకు దక్కిన బహుమానమిది. సిఎంకెకి ఆ అరుదైన సత్కారం అందజేస్తున్న తమిళనాడు గవర్నర్ ఎస్.ఎస్.బర్నాల, తమిళనాడు ఆరోగ్య మంత్రి రామచంద్రన్ చిత్రంలో వున్నారు.

పేద, మధ్యతరగతి వారందరికీ నిద్రలేని రాత్రులు సృష్టిస్తున్నది. దాదాపు 20వేల ఇళ్ల ప్లాట్లున్న భూమిని సేకరించ తలపెట్టింది ప్రభుత్వం. ఇదంతా సామాన్య జనం ఆస్తి. కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు, ఇన్ని వేల మంది తమ ఆస్తులను రక్షించమని ప్రతిపక్షం వద్దకు పరుగులు పెట్టవలసిన దుర్గతి ఏర్పడుతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రికి సన్నిహితులైన రాజకీయవాదులు, వ్యాపారులు, రాయల సీమ ఫ్యాక్షనిస్టులు భూరాక్షసులుగా మారిపోయారు. వారి బారి నుంచి తప్పించుకోవడం ఎవరి తరమూ కావడం లేదు. వారి కళ్లు తమ మీద పడకూడదని దేముడికి మొక్కుకోవడం తప్ప ఎవరు చేయగలిగింది ఏదీ లేని దుస్థితి. ఇంత అరాచక పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేదు.

అంతా అదుపు తప్పుతున్నా ముఖ్యమంత్రి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పత్రికలలో వచ్చే అక్రమాల వార్తలను ఖండించడానికి కానీ, కనీసం వివరణ ఇవ్వడానికి కానీ పూనుకోవడం లేదా యన. మీరు వ్రాసేది మీరు వ్రాసుకోండి. నేను చేసేది నేను చేస్తూ వుంటాను అన్నట్లు వ్యవహరిస్తున్నాడు ముఖ్యమంత్రి. తన అనుచరులు, అంతే వాసులు ఆర్థికంగా బలపడాలన్న ఒకే ఒక కోరికతో రాష్ట్రంలో ఎవరి ఆస్తికీ రక్షణ లేని ప్రమాదం సృష్టిస్తున్నారు.

ఈ వివరీత ధోరణిని ప్రజలు సహించరన్న భయం ప్రతి కాంగ్రెస్ వాదిలోను వ్యక్తం అవుతున్నది. ఏదో ఒక దగ్గర ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తే వుండదన్న అభిప్రాయం ప్రతి ఒక్కరినీ గిలి పెడుతున్నది. కానీ ఆ మాట ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి చెప్పే ధైర్యం ఎవరికీ లేదు. పిల్లి మెడలో గంట కట్టే వారెవరన్నదే ఇప్పటి సమస్య.

మంత్రివర్గ విస్తరణ జరగడమే ఆలస్యం, తమ మనసులోని మాటను బయట పెట్టాలని చాలామంది ఎమ్మెల్యేలు కాచుకుని వున్నారు. ఒకవేళ విస్తరణ ఇప్పట్లో జరగదు అని తేలిపోయినా సరే, తెగించి బయట పడాలన్న ఆలోచనలో వున్నవారూ వున్నారు. ఆ కోవలో తొలి కోడి కూత విన్పించాడు సీనియర్ ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తమరెడ్డి. ఆయనకు ప్రభుత్వ అవినీతి కంటే, తెలంగాణా పట్ల కాంగ్రెస్ దాటవేత వైఖరి మరింత ఆందోళన కల్గిస్తున్నది. తెలంగాణా విషయంలో ఏదో ఒక స్పష్టత లేకుంటే, ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌కు పుట్టగతులు వుండవని; కాంగ్రెస్ తరపున పోటీ చేయడం కూడా వ్యర్థం అవుతుందని భావించే వారు చాలామందే వున్నారు. కాంగ్రెస్‌ను రక్షించుకోవడానికి కాంగ్రెస్‌వాదులు ముందుకు రావాలని ఆయన చేసిన చిన్న ప్రకటన రాజకీయ వర్గాలలో ప్రకంపనలు సృష్టించింది. కొత్తగా ఎమ్మెల్సీగా గెలిచిన మరొక సీనియర్ కాంగ్రెస్‌వాది పాల్వాయి గోవర్ధనరెడ్డి

తరువ 16వ పేజీలో





70 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు ముచ్చట్లు

రాజా గారి కాలేజి కమిటీలో బి.ఎ.కి తక్కువ చదివిన వారుండకూడదని ప్లాను చేశారట కమిటీవారు. ఎసినీ రాకుండా చేయడానికిన్నీ, సుబోధినిని తొలగించడానికి చేసిన ఎత్తంటారు. ఔను కన్ను బొడిచే పుల్లను కడతొలగించడమే వుత్తమం గదూ!

***

ఎలక్షనానంతరం ఒక కొత్తకారు ఊళ్లపాళెం పొలిమేర నుండి నెల్లూరు వైపు వచ్చిందట. దాని అందచందాలకు ముగ్ధులై మహారాజా కుమార్ గారు

26-3-1937

పేజీలు: 8 వెల: 0-1-0

దాని పుట్టుపూర్వోత్తరాలు విచారించడానికి రానున్న అధ్యక్షత క్రింద ఒక కమిషన్ నియమిస్తారని కందుకూళ్లో మేస్త్రి సుబ్బయ్య అంటున్నారు.

సన్మానపత్రం

నెల్లూరు జిల్లా కాంగ్రెసు శాసన సభ్యులకు పొదిలి తాలుకా పృధులాపురి గ్రామ ప్రజలు సమర్పించిన సన్మానపత్రంలోని ఒక పద్యం –

బొబ్బిలి గబ్బు పట్టి నట బోరున ద్రొల్లె
పిఠా పురీశుడన్
అబ్బయనంగ బొబ్బిలిడియాడిరి
రాజులు వీరరాగులై
మబ్బులదాగి జస్టినిక మన్ననలేక
సమూల నాశమై
గుబ్బటిలంగ కాంగ్రెసుకు గూడె
జయంబని మ్రోగెనంతటన్

జమీందారుని దుండగములు

సంయుక్త పరగణాలలో తమకు ఓటు ఇవ్వనందులకు గాను ఒక జమీందారు రైతులను హింస మొదలు పెట్టెను. రైతులు శిస్తును చెల్లించెదము అన్నను కట్టుకొన నిరాకరించి వారలపై అనవసరముగ దావాలు దాఖలు చేసి కోర్టుల పాలు చేయ మొదలిడెను. రైతులు తమ శిస్తును తమ షావుకారు ద్వారా పంపుకొనిరి. అక్రమ కేసులు పెట్టబడునని రైతులు భయపెట్టబడుచున్నారు.

ఆగని భూకుంభకోణాలు

రాష్ట్రంలో పెరిగిపోతున్న భూ అక్రమాలు, భూ ఆక్రమణలు, భూ మాయాజాలాల తీరు చూస్తుంటే కడుపు మండిపోతున్నది. వందలు, వేలు, లక్షల కోట్ల విలువైన భూమి ప్రభుత్వ పెద్దల గుప్పిట్లో; వారి అంతేవాసుల పిడికిట్లో చిక్కుకు పోతున్నది. సులభంగా, రాత్రికి రాత్రి, అడ్డదారులలో కుబేరులుగా ఎదగడానికి రాజకీయవాదులందరూ భూమిని ఒక ఉపకరణంగా వాడుతున్నారు. ముఖ్యమంత్రితో ప్రత్యక్ష సంబంధాలు, సాన్నిహిత్యం కల్గిన కొద్దిమంది దీన్నొక వృత్తిగా మార్చుకొంటున్నారు. దినపత్రికలలో రోజూ వస్తున్న వార్తలు చదివితే గుండె చెరువౌతున్నది.

భూ ఆక్రమణలు, లేదా అక్రమాలకు ప్రధానంగా హారతి కర్పూరమౌతున్నది ప్రభుత్వ భూమి మాత్రమే. సరైన నీటి వసతి లేకపోవడం; బండలు, కొండలతో నిండివుండడంతో హైదరాబాదు చుట్టు ప్రక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా పడి వుండేది. ఊరికే ఇచ్చినా దాన్ని ఎవరూ తీసుకునే పరిస్థితి లేకపోవడం; ఏ రకంగానూ వుపయోగ పెట్టేందుకు పనికిరాక పోవడంతో ఏళ్ల తరబడి అది వృధాగా వుంటూ వచ్చింది. ఐటి పరిశ్రమ వృద్ధితో ఒక్కసారిగా అన్నివైపుల నుంచీ నగర విస్తరణ వేగవంతం కావడం వల్ల ఎందుకూ పనికిరాని మైదానాలు బంగారమంత ప్రియమై పోయాయి. వాటి రేట్లు చుక్కలనంటుతున్నాయి. దానితో అందరి కళ్లూ భూమిపై పడ్డాయి. చంద్రబాబు హయాంలోనే భూ విలువలు పెరిగాయి. కాని ఆయన వద్దకు వెళ్లి, ఈ భూమి మాకు కావాలి అని అడిగే సాహసం ఎవరికీ వుండేది కాదు. ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రసిద్ధ సంస్థలు మాత్రమే ప్రభుత్వం నుంచి తమ అవసరాలకు సరిపడినంత భూమి తీసుకొని, హైటెక్ భవనాలు నిర్మించాయి. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిస్థితిలో చెప్పలేని మార్పు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు, రాయలసీమ ఫ్యాక్షనిస్టులు, రాజకీయ వాదులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఆయన చుట్టూ గుమికూడుతున్నారు. ఏదో ఒక నెపం చూపి వందలాది ఎకరాలు స్వంతం చేసుకొంటున్నారు. ఇందు ప్రాజెక్ట్స్, స్టార్‌గేజ్, బ్రాహ్మణి ఇన్ఫోటెక్, రహేజాస్ వంటి వారు తలా రెండు వందల నుంచి ఐదు వందల ఎకరాల భూమి స్వాధీనం చేసుకొన్నారు. ఐటి పరిశ్రమ కోసం ఆఫీసు భవనాలు కడతామని చెప్పి చవక ధరలో తీసుకొన్న ఆ భూమిలో ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు నిర్మించి ఒక్కొక్క ఎకరా మీద పాతిక, ముప్ఫయ్ కోట్ల లాభం సంపాదిస్తున్నారు. ముఖ్యమంత్రికి సన్నిహితుడైన మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఎపిఐఐసి పారిశ్రామిక వాటికలోని భూమి ఉదారంగా కానుకిచ్చింది ప్రభుత్వం. ముఖ్యమంత్రి ఆంతరంగిక సలహాదారు కెవిపి రామచంద్రరావుకు అంతేవాసి అయిన సూకారపు సూర్యప్రకాశరావు అనే ఆషాడభూతి ఏకంగా ఒక గ్రామాన్నే కబ్జా చేసి, ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టాడని వెల్లడైంది. ముఖ్యమంత్రి అనుచరులైన రాయలసీమ ఫ్యాక్షనిస్టులు ఎక్కడ ఏ ఖాళీ స్థలం కన్పించినా పాగా వేసేస్తున్నారు. అది ప్రయివేటు భూమి అయినా సరే – స్వాధీనం చేసుకొంటున్నారు. పోలీసు వ్యవస్థ సమస్తం ఫ్యాక్షనిస్టులు, గూండాలకు దాస్యం చేస్తున్నది. అసలైన స్థల యజమానులు వెళ్లి ఫిర్యాదు చేసినా, నెత్తీనోరు బాదుకొన్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించే ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు నగర శివార్లలోని రైతులను మాయచేసి, మభ్యపెట్టి చవకగా భూములు కొనడం; ఆ తర్వాత ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు వస్తున్నట్లు ప్రభుత్వం చేత ప్రకటనలిప్పించడం; ఆ వ్యామోహంలో పెరిగే ధరలకు మధ్యతరగతి కుటుంబాలకు స్థలాలమ్మి వందలాది కోట్లు దోచుకోవడం ఒక వృత్తిగా కొనసాగిస్తున్నారు.

ఏమిటీ దుర్మార్గం? ఏమిటీ దోపిడీ? ఏమిటీ బందిపోటుతత్వం? ఏమిటీ అరాచకత్వం? కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పచెప్పింది ఇందుకోసమా? ప్రభుత్వాన్ని, ప్రజలను నిలువు దోపిడీ చేసి కోట్లు కూడబెట్టుకోవడమేనా ప్రభుత్వ నేతలు చేయవలసిన పని? ఈ దుర్మార్గాలలో అన్నీకాకపోయినా, కొన్ని పత్రికలలో పెద్ద పెద్ద అక్షరాలతో వార్తలుగా వస్తున్నాయి. వాటిని ప్రజలు చదువుతున్నారు. ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. కానీ ప్రభుత్వ నేతలు మాత్రం పట్టించుకోవడం లేదు. కాకి అరుస్తూ వుంటుంది, కరవాడు ఎండుతూ వుంటుంది అన్నట్లుగా మీరేమైనా వ్రాసుకోండి, ఎంతైనా గొంతు చించుకోండి, మేము చేసే దుర్మార్గాలు మానేది లేదన్న బరితెగింపుతో వ్యవహరిస్తున్నారు వారు. తమను ఎవరూ ఏమీ చేయలేరన్న అహంకారంతో ప్రవర్తిస్తున్నారు.

అధికారం చేతిలో వుంది కాబట్టి ఇప్పటికిప్పుడు ప్రజలు వారిని ఏమీ చేయలేకపోవచ్చు. కాని రేపు ఎన్నికలంటూ వస్తాయి. ఆ రోజు ప్రజల చేతికి చిక్కుతుంది అధికారం. ఈ దోపిడీ ఆపకుంటే రేపు ప్రజలు వేసే శిక్షకు నేతలతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా పతనం కాక తప్పదు. కొద్దిమంది నేతల దురాశకు, దుర్మార్గానికి ఎన్నో లక్షల మంది కార్యకర్తల సమూహమైన కాంగ్రెస్ పార్టీ నాశనం కావడం ఎంతవరకు సమంజసం? ప్రతి కార్యకర్తా మనసుపెట్టి ఆలోచించవలసిన విషయమిది!

50 ఏళ్ల క్రితం ఈ వారం

పాతకబుర్లు

నెల్లూరులో గాంధీజి

1914 సంవత్సరము ప్రాంతము మద్రాసు రాష్ట్ర (రాజకీయ) మహాసభ నెల్లూరులో తొలిసారిగా జరుగుతున్నది. అదే ఆఖరుసారి కూడా. రేబాల లక్ష్మీ నర్సారెడ్డి గారు క్రొత్తగా కట్టించిన టౌన్ హాలులో వేదిక విశాలముగా వున్నది.

ఈ సభల సందర్భములో రెండు, మూడు విషయాలు జ్ఞప్తికి వస్తూ వుంటవి. మహాత్మాగాంధీ గారు ఆ సభకు వచ్చుట మొదటి విశేషము. వారు అం

1-4-1957

పేజీలు: 26 వెల: 0-4-0

తకు ముందే దక్షిణ ఆఫ్రికా పోరాటము పూర్తి చేసి హిందూ దేశానికి వచ్చినారు. మన రాష్ట్రపు రాజకీయాలు గమనించుటకోయేమో ఆ సభకు వచ్చిరి. ఫొటోల ద్వారా మనకు పరిచితమై యున్న తలగుడ్డ, పాతరకము కోటు, పల్లెటూరు ధోవతి అది వారి అప్పటి వేషము.

అప్పుడు నెల్లూరు జిల్లా కలెక్టరుగా వుండిన ఆర్.రామచంద్రరావు సాహెబ్‌గారి బంగళాలో గాంధీగారు బస చేసిరి. ఒకనాడు కాన్ఫరెన్సు జరుగుచుండగా గాంధీగారు వచ్చి సభావేదిక మీద ముందు వరుసలో కూర్చున్నారు. తరువాత కొంతసేపటికి సభలోకి వచ్చిన బెజవాడ పట్టాభిరామరెడ్డి గారు ముందు వరుసలో కుర్చీలు ఖాళీగా లేకుండట చూచి గాంధీగారి తట్టు మళ్లియేమో చెప్పినారు. గాంధీగారు వెనుకకు పోయి కూర్చున్నారు. యిది గమనించిన వారు ఒకరి ముఖము యింకొకరు చూచుకున్నారు. సోషలు కాన్ఫరెన్సులో డాక్టరు అనిబిసెంటు లోకమోహనమైన ఉపన్యాసము అందరిని ఉర్రూతలూపినది. అది ముగిసిన తర్వాత ఒక యువకుడు ఆమె వాదమును ఖండిస్తూ మాట్లాడినాడు. వాని వాక్పటిమ అనర్గళము. అతడే సుప్రసిద్ధ వక్త ఎస్.సత్యమూర్తి

– పొణకా పిచ్చిరెడ్డి

కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ

శాసనమండలి ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ల ప్రతినిధుల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఉపాధ్యాయ నియోజక వర్గాల్లో సిపిఎం బలపరచిన చుక్కా రామయ్య (నల్గొండ), దాచూరు రామిరెడ్డి (చిత్తూరు), కె.ఎస్. లక్ష్మణరావు (గుంటూరు) గెల్చారు. పట్టభద్రుల నియోజక వర్గాల నుంచి డాక్టర్ నాగేశ్వర్ (హైదరాబాద్), వి.బాల సుబ్రహ్మణ్యం (చిత్తూరు), ఎం.వి.ఎస్.శర్మ (విశాఖ), జార్జి విక్టర్ (ఉభయగోదావరి జిల్లాల) గెల్చారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ల నియోజక వర్గాలు 16. వీటిలో ఏడు చోట్ల సిపిఎం బలపర్చిన, ఆ పార్టీ సానుభూతిపరులు గెలవడం హర్షించతగ్గ పరిణామం. తెలుగుదేశం, తెరాసలు చెరి 2స్థానాల్లో గెలిచాయి. కాంగ్రెస్ మద్దతు పలికిన ఒక్కరూ గెలవకపోవడం మేధోవర్గాల్లో ఆ పార్టీ పట్ల వున్న అసహ్యతను తెలియజేస్తుంది.

నెల్లూరు వాస్తు రామచంద్ర

ఆగమ సలహాదారుని నియమించండి

రాజకీయ పార్టీల్లో ద్వంద్వ వైఖరి రీతిలోనే తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం తేదీ నిర్ణయం మీమాంసలో పడి వివాదాస్పదం కావడం దురదృష్టకరం. కాలమాన వాదాన్ని అనుసరించి మన పండుగ, పబ్బాల తేదీలను నిర్ణయించే ఆగమ సలహాదారు పోస్టు ఖాళీ ఏర్పడి చాలా కాలమైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ దాన్ని భర్తీ చేయలేదు. దీనిమూలంగా ప్రజలకంటే ఒక రోజు ముందు ప్రభుత్వం ఉగాదిని జరిపి గబ్బు పట్టింది. పేరులో హిందూత్వం, ప్రార్థనలో క్రైస్తవం అవలంభించే ముఖ్యమంత్రి వైఖరి మూలంగా రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు వచ్చి పడుతున్నాయి.

నెల్లూరు సి.హెచ్.హనుమంతరావు

జనవాణి

వాస్తవాన్ని వ్రాశారు

గతవారం 'జమీన్‌రైతు' సంచికలో శీర్షికలో డోలేంద్ర గారు వ్రాసిన కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు రెడ్లకేనా? వార్త అందరినీ ఆలోచింపజేసింది. నెల్లూరు జిల్లాలో కేవలం 10 శాతం మందే రెడ్డి కులస్తులున్నారు. కాని అన్ని పెత్తనాలూ వీరివే. గతంలో కన్నా ఇటీవల కాలంలో వీరిలో కుల పిచ్చి పెరిగిపోయింది. రాష్ట్రంలో ఒక ప్రాంతమని లేకుండా ఆంధ్రా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో ఈ కులస్తుల పెత్తనం సాగుతున్నది. రెడ్ల పెత్తనం మూలంగా సామాజిక న్యాయం పూర్తిగా హరించుకపోతూంది. రాజకీయ పార్టీలు ఈ వ్యవహారాన్ని గుర్తెరిగి ప్రవర్తించాలి. రెడ్డి కులస్తులు తమ చుట్టు ప్రక్కల వారిని ఆదరంగా చూడమనవి.

హైదరాబాద్ వర్మా మోహన్‌కుమార్

కొత్త స్టవ్‌లు ఎవరు కొనగలరు?

స్టాకు మార్కెట్ షేర్ల ధరల విషయాలలో హెచ్చుతగ్గులు సూచిస్తూ వినియోగదారులతో ఇష్టపడి వ్యాపారం చేస్తుంది. కానీ దమురు కంపెనీలు చేస్తున్న విద్వారపు ప్రకటనలు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయి. కొత్తగా ఇచ్చే గ్యాస్ కనెక్షన్‌తో పాటు కొత్త స్టవ్ తీసుకోవడం సర్వసాధారణం. కాని ఒకే ఊరులో వుంటూ ప్రక్కవీధికి మారినా, వేరే ఊరికి వెళ్లినా కొత్త స్టవ్ తమవద్ద కొని తీరాలన్న ప్రకటన సహేతుకంగా లేదు. దమురు కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం బాధాకరం.

నెల్లూరు సి.హెచ్.సురేష్‌బాబు

టెలిఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారు

టెలిఫోన్, మొబైల్ ఫోన్లను బిఎస్ఎన్ఎల్ ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి మానిటరింగ్ విభాగంలో పని చేసే ఆపరేటర్లు ట్యాప్ చేస్తున్నారు. వాస్తవానికి ఒక వ్యక్తి సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నాడని అనుమానం కల్గినప్పుడు ప్రభుత్వ విభాగాలు అధికారికంగా అతని ఫోన్‌పై నిఘా వుంచుతాయి. కాని దీనికి కొన్ని అనుమతులు కావాలి. పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది ఒక వ్యక్తి ఫోన్ ట్యాప్ చేయాలంటే రాష్ట్ర హోమ్‌శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి తప్పనిసరి. నెల్లూరు బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజిలో సిబ్బంది ఏళ్లతరబడి బదలీలు లేక క్రమశిక్షణా చర్యలు లేక మరీ బరితెగించి పోయి టెలిఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారు.

నెల్లూరు ఆలూరి ఆత్మానందం

నెల్లూరు ముచ్చట్లు

ఎస్పీకి మరో ఎదురుదెబ్బ!

ఎస్పీ లక్ష్మీరెడ్డి, పోలీసు అధికారుల సంఘం మధ్య జరిగిన గొడవ సమసిపోక ముందే నెల్లూరు నగరంలో పనిచేసే ట్రాఫిక్ పోలీసులు 25తేది ఎస్పీపై తిరగబడిన విషయం చర్చనీయాంశమయ్యింది. ఎస్పీ సూచనల మేరకు ఎఎస్పీ కనకారావు నగరంలోని ట్రాఫిక్ పోలీసులను పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు పిలిపించి బదలీలు చేస్తున్నట్లు ప్రకటించగానే కలకలం మొదలయ్యింది. సమాచారం అందుకొని గ్రౌండ్‌కు వచ్చిన ఎస్పీని, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు నేరుగానే నిలదీశారు. మార్చి నెలలో బదలీలంటే ఎలా? ట్రాఫిక్ ఆర్‌ఐ సుబ్బరాజు మాయలమరాఠి. అతనికి మామూళ్లు వసూలు చేసే ఇచ్చే కానిస్టేబుళ్లను వదలి మిగతా వారిని బదలీ చేయించాలని జాబితా వ్రాసిస్తే, దాన్నెలా ఆమోదిస్తారని ఎస్పీని అడగడంతో ఆయన ఖంగుతిన్నారు. ట్రాఫిక్ ఆర్‌ఐ లంచాల బాగోతం వారు పారాయణం చేసే సరికి విత్తరపోయిన ఎస్పీ, మీరు కోరుకున్న చోటుకు బదలీ చేస్తానని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ట్రాఫిక్ ఆర్‌ఐ మద్రాస్ బస్టాండ్ నుంచి మాగుంట విగ్రహం వరకు డివైడర్లు కట్టించడంలో చూపిన శ్రద్ధ, విఆర్‌సి నుంచి గాంధీబొమ్మ వరకు ఎందుకు చూపించలేదని ట్రాఫిక్ పోలీసులు అడిగిన ప్రశ్నకు ఎస్పీ వద్ద సమాధానం లేదు.

పోలీసు అధికారుల సంఘం నాయకులే ట్రాఫిక్ పోలీసులను రెచ్చగొట్టారని ఎస్పీ అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. మే నెల మొదటి వారంలో జరిగే పోలీసు అధికారుల సంఘం ఎన్నికల్లో తనకు కంట్లో నలుసులుగా తయారైన గంగాధరం, శ్రీహరి ప్యానల్‌ను మట్టి కరిపించను వారి ప్రత్యర్థి మోహన్ రావును ఎస్పీ ప్రోత్సహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎస్పీ, కోనా సురేష్, కోతి రవి, కార్పొరేటర్ సన్నపు రెడ్డి పెంచలరెడ్డిని తన ఏజంట్లుగా నియమించుకొని పెద్ద కేసుల్లో రాజీలు చేస్తున్నట్లు దుమారం రేగింది. జాక్‌పాట్ లారీలు, బ్రాందీషాపుల వారితోనూ ఎస్పీ సర్దుబాటు చేసుకొన్నారని పోలీసు వర్గాల నుంచే వార్తలు విన్పిస్తున్నాయి. మరి వీటన్నింటికి ఎస్పీ సమాధానమేమిటో?

నెల్లూరులో క్రికెట్ బెట్టింగులు

ప్రపంచకప్ క్రికెట్ పోటీలను పురస్కరించుకొని నెల్లూరు నగరంలో క్రికెట్ బెట్టింగులు పెచ్చు పెరిగిపోయాయి. భారత్ - శ్రీలంక మధ్య మ్యాచ్ జరిగిన రోజు నగరంలో రెండు కోట్ల రూపాయల మేర బెట్టింగులు జరిగాయి. మ్యాచ్‌లు జరుగుతున్న ప్రతి రోజూ 50 లక్షల రూపాయలకు తగ్గకుండా బెట్టింగులు జరుగుతున్నాయి. దీంతో నగర సిఐ రాంబాబు బెట్టింగ్ బ్యాచ్‌లను పట్టుకోను రెండు పోలీసు బృందాలను ఏర్పాటు చేయగా వారు రియాజ్ బిరియాని హోటల్‌లో బెట్టింగ్‌లకు పాల్పడుతుండిన ఆరుమందిని అరెస్ట్ చేశారు. తెలుగుదేశం కార్పొరేటర్లు ఈ బెట్టింగ్‌లకు సూత్రధారులని తెలిసినా వారిపై ఎందువల్లో చర్యలు లేవు. ఇటీవల ఈ కార్పొరేటర్లలో ఒకరు కడప జిల్లాకు చెందిన బెట్టింగ్ ఆట నిర్వాహకునికి పెద్ద మొత్తం ఎగ్గొట్టగా అతను కేంద్రమంత్రి పనబాక లక్ష్మి సిఫార్సు వుత్తరంతో నగర సిఐను కలిసినట్లు తెలిసింది. నెల్లూరులో సింగిల్ నెంబర్లాటను పోలీసులు నిరోధించలేక పోయారు. క్రికెట్ బెట్టింగులను చూసీ చూడనట్లు వదిలేస్తే ఎలా?

ఈవ్‌టీజింగ్

నెల్లూరు నగరంలో ఈవ్‌టీజింగ్ ఇటీవల పెచ్చు పెరిగిపోయింది. విఆర్‌సి, డికెడబ్ల్యు, సర్వోదయ కాలేజీలతో పాటు కార్పొరేట్ కాలేజీలు, కంప్యూటర్ శిక్షణా సంస్థలు, బస్టాపులు, సినిమా హాళ్ల వద్ద ఈవ్‌టీజర్లు రెచ్చిపోతున్నారు. విద్యార్థినులతో పాటు వుద్యోగాలకు వెళ్లే మహిళలను సైతం సూటిపోటి మాటలతో ఇబ్బంది పెడుతున్నారు. గులాబిపూలు గురిచూసి కొడుతున్నారు. నిప్పో సెంటర్‌లో 24తేది ఓ యువతిని అల్లరి చేసిన యువకుడ్ని అమ్మాయి తరపున వారు వెళ్లి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. నగరంలో సాయంత్రం పూట పెడుతున్న న్యూడిల్స్, చికెన్ పకోడా సెంటర్లు ఈవ్‌టీజింగ్ కేంద్ర స్థానాలనవచ్చు. నగరంలో ఈవ్‌టీజింగ్ అరికట్టను పోలీసులు శ్రద్ధ చూపించాల్సి వుంది.



నెల్లూరు విఆర్ కాలేజి విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డ దువ్వూరు మధుసూదనరెడ్డి కుమారుడు శిరీష్, తిక్కవరపు సురేంద్రరెడ్డి కుమార్తె సౌమ్యల వివాహం మార్చి 14వ తేది హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగింది.

వర్కర్ జీతం తిన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్

నెల్లూరు కార్పొరేషన్‌లో జరిగే అవినీతి అక్రమాలకు అంతేలేకుండా పోతూంది. శానిటరీ విభాగంలో పనిచేసే సొసైటీ కార్మికుల జీతాలే ఇన్‌స్పెక్టర్లు ఇప్పటివరకు తింటున్నారని అపోహ వుండేది. కాని 12వ డివిజన్‌లో పనిచేసే పర్మినెంట్ పారిశుధ్య కార్మికుడు ఇండ్ల సుబ్బరామయ్యకు చెందిన మూడేళ్ల జీతం సుమారు మూడు లక్షల రూపాయలు వెంకటేశ్వర్లు అనే శానిటరీ ఇన్‌స్పెక్టర్ స్వాహా చేశాడు. సుబ్బరామయ్య బాగా ఖర్చు చేసేవాడు. కార్పొరేషన్‌లో జీతాలు సక్రమంగా చెల్లించక పోవడంతో వడ్డీ వ్యాపారస్తులకు భయపడి విధులకు గుడ్‌బై కొట్టేశాడు. కాని అతను వస్తున్నట్లు ఈ శానిటరీ ఇన్‌స్పెక్టర్ హాజరు వేసి మూడేళ్ల జీతం కొట్టేశాడు. ఈ విషయమై వున్నతాధికారులు విచారణ చేయిస్తే అన్ని విషయాలు బయట పడతాయి.

స్పాట్ వాల్యుయేషన్‌కు అనర్హులు

ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు దిద్దేందుకు అధికారులు లంచాలు తీసుకొని అనర్హులకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పేపర్లు దిద్దను పీజి అయ్యార్, రెండేళ్లు టీచింగ్ వృత్తిలో వున్నవారు అర్హులు. కాని వాల్యుయేషన్‌లో రోజూ 500 రూపాయలు, కార్పొరేట్ కాలేజీల పేపర్లు తగిలితే జాక్‌పాట్‌గా పెద్ద మొత్తాలు దొరుకుతుండడంతో అర్హత లేని పలువురు లెక్చరర్లు పోటీపడి లంచమిచ్చి మరీ ఈ డ్యూటీ ఎక్కుతున్నారు. కోవూరుకు చెందిన ముగ్గురు, బుచ్చికి చెందిన ఇద్దరు, ఆత్మకూరుకు చెందిన మరో ముగ్గురు లెక్చరర్లు స్పాట్ వాల్యుయేషన్ ఇన్‌ఛార్జికి లంచాలిచ్చి ఈ విధులకు హాజరవుతున్నట్లు తెలిసింది. లంచమిచ్చి స్పాట్ వాల్యుయేషన్‌కు పోయిన వారు ఏ విధంగా పిల్లల పేపర్లు దిద్దుతారో తలచుకొంటేనే బాధ కలుగుతుంది. వున్నతాధికారులు ఈ విషయమై విచారణ జరిపించాల్సి వుంది.

సండే మార్కెట్ వ్యాపారుల వివరణ

గతవారం 'జమీన్‌రైతు'లో వచ్చిన సండే మార్కెట్‌లో రైతుకూలీ రౌడీయిజం శీర్షికతో వచ్చిన వార్తకు నెల్లూరు పట్టణ రోడ్ మార్జిన్ వ్యాపారుల సంక్షేమ సంఘం వివరణ పంపింది. తమ సంఘం గౌరవాధ్యక్షుడు కిశోర్‌బాబు అందిస్తున్న నైతిక మద్దతు వల్లే సండే మార్కెట్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వున్నామన్నారు. కిశోర్‌బాబు తమ సంఘానికి మార్గదర్శిగా వుంటున్నారే తప్ప బలవంతంగా చందా వసూళ్లు, నిర్బంధాలు వంటివి చేయడం లేదని సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.మణి, పి.శరవణన్ స్పష్టం చేశారు.

ప్రకటన

నా కక్షిదారులైన నెల్లూరు సిటి అదిత్యనగర్ వాస్తు నెంబరు 27/1, డోరు నెంబరు 1549 కాపురస్తులు **నెల్లూరు రాధామోహనరెడ్డి** గారి భార్య **నెల్లూరు సుజనమ్మ** మరియు సరసు **రాధామోహనరెడ్డి** గారి కుమారుడు **నెల్లూరు వెంకటరంగారెడ్డి** అనుచారులు ఇచ్చిన సంబాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయుదము ఏమనగా యీ దిగువ కనపరచిన **A** - షెడ్యూలు దాఖలా ఆస్తులు **నెల్లూరు సుజనమ్మ** గారి మరియు **B** - షెడ్యూలు దాఖలా ఆస్తులు **నెల్లూరు వెంకటరంగారెడ్డి** గారి స్వంత ఆస్తులు అయి ఉన్నవి. **C** - షెడ్యూలు దాఖలా ఆస్తులలో పై ఇద్దరికీ 2/3 వంతు ఉమ్మడి హక్కు ఉన్నది. సరసు సుజనమ్మ గారి రెండవ కుమారుడు మరియు **వెంకటరెడ్డి** గారి తమ్ముడైన **నెల్లూరు శ్రీకరరెడ్డి** గార్కి ఈ దిగువ కనపరచిన **A** మరియు **B** షెడ్యూలు ఆస్తులతో ఏ విధమైన సంబంధము లేదు. **C** షెడ్యూలు ఆస్తిలో 1/3 వంతు ఉమ్మడి హక్కు మాత్రమే ఉన్నది. సరసు **శ్రీకరరెడ్డి** ఈ దిగువ కనపరచిన ఆస్తులను పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నారని రూఢీగా తెలియుచున్నది. సరసు **శ్రీకరరెడ్డికి** సరసు ఆస్తులను పరాధీనము చేయుటకు ఏ విధమైన హక్కు లేదు. అట్లు చేసినచో చెల్లనేరవు. అని మా కక్షిదారులను లద్దగించ జాలవు. సరసు ఆస్తులను సరసు శ్రీకరరెడ్డి వద్ద నుండి ఎవరైనను కొనుగోలు చేసిన యెడల వారిపై మా కక్షిదారులు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనునని తెలియజేయడమైనది.

A - షెడ్యూలు

Item No:1 నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు సిటి-నెల్లూరుబిట్- II ఏరియా సర్వేనెంబర్లు 863, 864, 865.

Plot No:	విస్తీర్ణము
34	37 అంకణముల 20 చదరపు అడుగులు
35	33 అంకణముల 24 చదరపు అడుగులు
20	54 అంకణముల 22 చదరపు అడుగులు
21	60 అంకణముల 50 చదరపు అడుగులు
22	50 అంకణముల 60 చదరపు అడుగులు
23	50 అంకణముల 40 చదరపు అడుగులు
18	50 అంకణముల 20 చదరపు అడుగులు
19	50 అంకణముల 60 చదరపు అడుగులు
30	50 అంకణముల 40 చదరపు అడుగులు
31	50 అంకణముల 20 చదరపు అడుగులు
32	50 అంకణముల 00 చదరపు అడుగులు

Item No:2 నెల్లూరు రిజిస్ట్రేషన్ - నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ - నెల్లూరు బిట్ - II సర్వే నెంబర్లు 910, 911/1, 911/2లో AC.5-80 సెంట్లు మాగాణి భూమి.

Item No:3 నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెల్లూరు కార్పొరేషన్ W.No: 27/1, అదిత్యనగర్, డోరు నెంబరు 1549 చిక్కిన పార్కు దగ్గర 43 అంకణముల 2 అంతస్తుల మిద్దె ఇల్లు. Plot No: 47లో 33 1/3 అంకణముల స్థలముతో సహా.

B - షెడ్యూలు

నెల్లూరు బిట్ - II గ్రామంలో సర్వే నెంబరు 914/1, 911/1, 912/1, 911/2, 912/2లలో AC.5-80 సెంట్లు మాగాణి భూమి.

C - షెడ్యూలు

Item No:1 నెల్లూరు బిట్ - II సర్వే నెంబరులు 863, 864, 865లో

Plot No:	విస్తీర్ణము
65	54 అంకణముల 61 చదరపు అడుగులు
60	66 అంకణముల 47 చదరపు అడుగులు
61	60 అంకణముల 54 చదరపు అడుగులు
63	33 అంకణముల 24 చదరపు అడుగులు

Item No:2 నెల్లూరు సిటి - వార్డు నెంబరు - 14 - అనంవారి సందు - డోరు నెంబరు - 90 గల రెండు అంతస్తుల మిద్దె ఇంటిలో కట్టబడి 50 అంకణములు. 86 అంకణముల స్థలంతో సహా.

ఎన్.శ్రీనివాసులురెడ్డి B.Sc., B.L.
అడ్వకేటు, గాంధీనగర్, నెల్లూరు

అమరజీవి మాతృమూర్తి అనురాగస్మృతిలో... సప్తమ వర్ధంతి



శ్రీమతి సన్నపరెడ్డి లక్ష్మీనరసమ్మ
మరణం: 31-3-2000

7వ వర్ధంతి సందర్భంగా ట్రంకురోడ్డు, గాంధీనగర్‌లోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరము నందు తేది 31.3.2007 శనివారం ఉ॥ 12 గంటలకు అన్నదానం జరుగును.

మమతానురాగాలతో మమ్మల్ని పెంచి మా ఉన్నతికై శ్రమించిన మీరు మమ్ములను వీడి అప్పుడే **ఏడు సంవత్సరాల** కాలం గడిచింది. మనసున్న మానవతా రూపమై పరిపూర్ణ జీవితాన్ని గడిపి మీరు పరమాత్మ సన్నిధికి చేరుకొన్ననూ, మా మనస్సులలో శాశ్వతంగా నిల్చియున్నారు.

మీ పవిత్రాత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు	-	కోడళ్ళు
కృష్ణారెడ్డి	-	సుకన్య
సుధాకర్‌రెడ్డి	-	సుమన

మనుమలు
మనుమరాండ్రు

కుమార్తెలు	-	అల్లుళ్ళు
సుగుణ	-	ఎం.వి.కె.రెడ్డి
విద్య	-	ఎం.శేషాద్రిరెడ్డి
సింధు	-	జి.శ్రీనివాసులురెడ్డి

శ్రద్ధాంజలి ఘటిస్తూ... **సన్నపరెడ్డి వెంకటరెడ్డి** (భర్త), సిటీ మెడికల్స్, నెల్లూరు

సునిగుడు

* ప్రజాప్రతినిధులు వృభిచారులకంటే హీయంగా ప్రవర్తించినా పట్టభద్రులు తమ గౌరవం నిల్పుకొన్నారు.
* అవకాశం ఇస్తే కదా, ఎవరైనా ఎదిగేది?

డోలేంద్ర

వెలుగున్న చోట నీడ వెన్నంటే వుంటుంది; చీకటి ప్రక్కనే వెల్తురు ఎదురు చూస్తూ వుంటుంది; అంతా చెడే అని నిట్టూర్చే సమయంలో హఠాత్తుగా మంచి ప్రత్యక్షమౌతుంది. శాసన మండలి ఎన్నికలలో అదే జరిగింది.

నెల్లూరు జిల్లాకు సంబంధించి నంతవరకు శాసనమండలి ఎన్నికలలో ఈ అనుభవం ఎదురైంది. స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి అధికార అభ్యర్థిగా సివి శేషారెడ్డి రంగంలోకి దింపింది కాంగ్రెస్ పార్టీ. శేషారెడ్డి అత్యంత సాధారణ రాజకీయవాది. నిఖార్సయిన కాంగ్రెస్‌వాది. 1958లోనే గ్రామ సర్పంచ్‌గా రాజకీయాలలోకి వచ్చాడు. 1978లోనే ఎమ్మెల్యేగా గెల్చాడు. ఈ యాభై ఏళ్లు వేరే వ్యాపకం లేదు. కాంట్రాక్టు పనులు చేయలేదు; వ్యాపారాలు నడపలేదు; ఆస్తులు కూడ బెట్టలేదు; మిద్దెలు, మేడలు కట్టలేదు; సామాన్యుడిగా రాజకీయాలలోకి వచ్చాడు, సామాన్యుడిగానే కొనసాగుతున్నాడు. ఆయన నిలబడింది స్థానిక సంస్థల నియోజకవర్గంలో. జెడ్‌పిటిసి సభ్యులు, మండలాధ్యక్షులు, ఎంపిటిసిలు, మునిసిపల్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్పీలు అందులో ఓటర్లు. వీరంతా ఎన్నికలలో నిలబడి గెల్చిన వారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ టిక్కెట్ తీసుకొని, పార్టీ కార్యకర్తల సహకారం పొంది, పార్టీ నేతల ఆశీర్వాదంతో పాటు పార్టీ ఫండ్ స్వీకరించి ఎన్నికలలో గెల్చారు. పార్టీ నడిపే ప్రభుత్వం నుంచి సకల సుఖాలూ అనుభవిస్తున్నారు. పోలీస్‌స్టేషన్లలో, ప్రభుత్వ కార్యాలయాలలో పెత్తనం చేస్తున్నారు. కాంట్రాక్టు పనులు చేస్తున్నారు; అవి లేనివారు కమీషన్లు దండుకొంటున్నారు. కాని ఎన్నికనేది వచ్చేసరికి డబ్బిస్తే తప్ప ఓటు చేయమని ఖరాఖండిగా చెప్పేశారు. ఓటుకు ఇరవై నుంచి యాభై వేల వరకు దండుకొన్నారు. ఎమ్మెల్యేలే దగ్గరుండి తమ చేతులతో పంపిణీ చేశారు. కొందరు ఎమ్మెల్యేలు తమ స్వంతానికీ రుసుం వసూలు చేశారు. ప్రజా ప్రతినిధులమని చెప్పుకొనే ఓటర్ల తీరు చూస్తే రాజకీయాల మీదనే రోత పుట్టింది. ఈ దురాశకు వారు చెప్పిన సమర్థన – ప్రత్యర్థి డబ్బున్నవాడు కాబట్టి, ఓట్లు కొనేస్తాడు అని! వ్యభిచారిణి కూడా తానెవరి దగ్గర డబ్బు తీసుకుంటే – ఆ రాత్రంతా వారితోనే గడుపుతుంది. ప్రజా ప్రతినిధుల మని చెప్పుకొనే ఈ సీసులకు వ్యభిచారిణికి వున్నంత నీతి కూడా లేదు. డబ్బీకడి దగ్గర తీసుకొని, ఓటు వేరొకరికి వేశారు. ఇద్దరి దగ్గరా తీసుకొన్నారు.

రాజకీయం అంటే డబ్బీక్కటేనా ప్రధానం? అది తప్ప వేరే కొలమానమే లేదా? యాభై ఏళ్ల రాజకీయ జీవితం గడిపినవాడు – సూటికేసు చేత పట్టుకొని ఆకాశం నుంచి దిగినవాడి ముందు దిగదుడుపేనా? తాము టిక్కెటిచ్చి, ఫండ్ ఇచ్చి, పదవులిచ్చి, పనులు చేసి పెట్టి, ఓటు మాత్రం డబ్బుతో కొనుక్కోక తప్పని దుర్గతి రాజకీయ పార్టీలకు సిగ్గుచేటు కాదా? రాజకీయాలు ఈ పాతాళానికి దిగజారితే – ఇక సామాన్యులు రాజకీయాలు చేసేదెట్లా? డబ్బున్నవారి వినోదంగా, రాజుల క్రీడగా మారిపోవడం సమాజానికి ఎంతవరకు క్షేమం? రాజకీయాలలోకి వచ్చే సంపన్నులలో నూటికి తొంభై మంది కాంట్రాక్టులు, లిక్కర్ సిండికేట్లు, భూ ఆక్రమణల వంటి వాటి ద్వారా ప్రజాధనాన్ని దోచుకున్నవారే కావడం గమనార్హం. కొల్లగొట్టిన ప్రజల సొత్తునే వెదజల్లుతున్నారు వీరు. అటువంటి వారి చేతిలోకి ప్రజా ప్రాతినిధ్యం చేరితే – ప్రజలకు జరిగేది మేలా? కీడా? భవిష్యత్ రాజకీయాలన్నీ సూటికేసులు కల్గినవారి కనుసన్నలలోనే నడుస్తాయని అర్థమయ్యే కొద్దీ, మనసు వ్యాకులతకు లోనౌతున్నది.

ఈ నిరాశామయ వాతావరణంలో, మినుకుమినుకుమంటున్న కొత్త ఆశను సాక్షాత్కరింపజేసింది – పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నిక. శాసనమండలి సభ్యత్వం కోసమే జరిగిన ఈ నియోజక వర్గంలో జనవిజ్ఞాన వేదిక రూపశిల్పి వి.బాలసుబ్రహ్మణ్యం గెల్చాడు. తతిమా అభ్యర్థుల వలె ఆయన డబ్బు వెదజల్లలేదు. ఎమ్మెల్యేల వంటి నేతల చుట్టూ ప్రదక్షిణ చేయలేదు. ఆర్భాటంగా హోర్డింగ్‌లు పెట్టలేదు. లక్షలు వ్యయమయ్యే పత్రికా ప్రకటనలు చేయలేదు. కేవలం కార్యకర్తలను నమ్ముకొని, నిశ్శబ్దంగా ప్రచారం చేసుకొన్నాడు. ఓటర్లు ఆయన వ్యక్తిత్వం చూసి ఓటేశారు. ప్రలోభాలు, పలుకుబడులను ప్రక్కనపెట్టి, ప్రజా ప్రతినిధిగా వుండాల్సిన వాడి అర్హతను బట్టి మాత్రమే ఎంపిక చేశారు. రాజకీయాలలో సంపన్నులకే కాదు, సామాన్యులకూ స్థానం వుంటుందని రుజువు చేశారు. బాలసుబ్రహ్మణ్యం ఎన్నిక, పట్టభద్రుల గౌరవాన్ని పెంచింది.

చదువుకున్నవారు, సమాజం గురించి ఆలోచన చేయదగినవారు – మరికొంచెం ఆసక్తి చూపితే, చొరవ ప్రదర్శిస్తే రాజకీయాలు మొత్తంగా ప్రక్షాళన అవుతాయన్న ఆశ కల్గుతున్నది. వారిలో ఆ ప్రేరణ కల్గించేవారు ఎవరో, ఎప్పుడొస్తారో, ఎంతకాలం ఎదురుచూడాలో తెలియదు మరి!

***

శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ ప్రతినిధుల ఎన్నిక

రాజకీయాడంబరానికి చెంపదెబ్బ

శాసనమండలికి పట్టభద్రుల ప్రతినిధిగా విశపు బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయుల నుంచి దాచూరి రామిరెడ్డి ఎన్నికైనారు. ఇద్దరూ వామపక్ష భావనలు కల్గినవారు. సిపిఎం అనుబంధితులు. అయితే ప్రత్యక్షంగా పార్టీ ప్రమేయం లేదు. బాలసుబ్రహ్మణ్యం జనవిజ్ఞాన వేదిక నిర్వాహకుడిగా ప్రసిద్ధుడైతే, రామిరెడ్డి టీచర్ల యూనియన్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు. ఇద్దరిదీ నిరాడంబర జీవనం; సిద్ధాంత నిబద్ధత పుష్కలం; సాధు స్వభావం; ఆదర్శ ప్రాయ వ్యక్తిత్వం. అటువంటివారు ఎన్నికలలో గెలవడమే విచిత్రం.

ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయ ఆడంబరానికి చెంపదెబ్బ వంటిది వీరి ఎన్నిక. పట్టభద్రుల స్థానానికి 31 మంది పోటీ చేశారు. తెలుగుదేశం, బిజెపిలు ప్రత్యక్షంగా తమ అభ్యర్థులను రంగంలోకి దింపితే; కాంగ్రెస్ జెండాతో ఒకరికి నలుగురు పోటీపడ్డారు. తెలుగుదేశం అభ్యర్థి డి.హనుమంతరావు ఈ ఎన్నిక కోసం ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకొన్నాడనే చెప్పాలి. దాదాపు ఆరేడు నెలల నుంచి తన న్యాయవాద వృత్తిని పైతం ప్రక్కన పెట్టి, ప్రచారంలో నిమగ్నమైనాడు. తెలుగుదేశం పార్టీ యంత్రాంగం మొత్తం చిత్తశుద్ధితో పనిచేసి వుంటే, ఆయన పడిన కష్టం ఫలించి వుండేది. కాని సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తప్ప, మొత్తం మూడు జిల్లాలలో ఆయన్ను పట్టించుకొన్న వారే లేరు. నేరుగా చంద్రబాబే ప్రకటించిన అభ్యర్థి అయినా, ఆ పార్టీలో ఆ ఆసక్తి కన్పించలేదు. హనుమంతరావు పట్ల వ్యక్తిగతంగా సదభిప్రాయంతో వుండిన న్యాయవాదవర్గాలు ఏకోన్ముఖంగా సమర్థించబట్టి, గౌరవనీయమైన ద్వితీయ స్థానం దక్కిందాయనకు.

పాత శాసనమండలిలో పట్టభద్రుల స్థానాలన్నీ బిజెపికి దక్కేవి. విద్యావంతులలో దానిపట్ల అనురక్తి వుండమే అందుకు కారణం. ఇప్పుడా పరిస్థితి లేదు. ఆ నిజం గ్రహించలేక శాసనమండలి సభ్యత్వం మీద అలివిమాలిన ఆశతో అభ్యర్థిగా నిలిచాడు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి. అయితే పార్టీ యంత్రాంగమే ఆయన్ను ఆదరించలేదు. కార్యకర్తలకు ఆయనెప్పుడూ సన్నిహితుడు కాడు. దాని ఫలితమే ఈ దారుణ ఓటమి పరాభవం. అప్పటికీ చివరి ప్రశలో వెంకయ్యనాయుడు తోక్యం చేసుకుని, కొంత వనరుల మద్దతు అందించినట్లున్నారు. కాని అది చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొన్నట్లయ్యింది. బిజెపి తిరుగుబాటు అభ్యర్థి ఆమంచర్ల శంకరనారాయణకు కూడా ఇది చేదు అనుభవం. కేవలం సిద్ధాంత అనుబంధంతో, అభిమానంతో బిజెపిని నమ్ముకొన్న నిజమైన కార్యకర్త శంకరనారాయణ. కాని ఇప్పుడా పార్టీలో కాంగ్రెస్ కంటే హీనమైన రాజకీయ సంస్కృతి వేళ్లూనుకొని వుంది. వెంకయ్య నాయుడు గారు రచ్చ గెలవగల్గారే కాని, ఇంట గెల్వలేక పోతున్నారు. అందరితో మంచిగా వుండాలనే పిచ్చి ఆలోచన, తనను విమర్శిస్తారనే సందేహం కల్గిన వారిని మచ్చిక చేసుకొనే వ్యూహం అనుసరిస్తుండడం వల్ల, పార్టీ పునాదులు సడలి పోతున్నాయి. ఆ ఎత్తుగడలకు బలైన సమిధ – శంకరనారాయణ. తన సేవా, భక్తి ప్రవత్తులకు ఎప్పటికీ గుర్తింపు రాదనే నిర్వేదంతోనే తిరుగుబాటు తలంపు చేశాడు. కానీ అది వికటించింది.

కాంగ్రెస్ పార్టీ ఎందువల్లనో అధికారికంగా అభ్యర్థులను నిలపలేదు. అది వారి రాజకీయ వ్యూహం. తిరుపతి నుంచి ఎంఆర్‌సి రెడ్డి, రామ్‌భూపాల్ రెడ్డి, వాకాడు విద్యాసంస్థల ప్రతినిధిగా నేదురుమల్లి భానుశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ బొమ్మలతో ఓటర్ల ముందుకు వచ్చారు.

తరువ 14వ పేజీలో



నెల్లూరులో తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గం నుంచి గెలిచిన బాలసుబ్రహ్మణ్యం, రామిరెడ్డిల విజయోత్సవ ప్రదర్శన


బిల్లా కాంగ్రెస్‌లో పదవులన్నీ రెడ్లకేనా అని గతవారం ఇదే శీర్షికలో నేను చేసిన చిరు సమీక్ష రాజకీయవాదులనేకాక, సమాజంలోని భిన్న వర్గాలలో తీవ్రమైన చర్చను ప్రేరేపిస్తున్నది. రెడ్డి కులస్తుల మీద అసూయతోనో, ఇతర కులాల మీద అభిమానంతోనో నేనీ ప్రశ్నను రేకెత్తించలేదు. కులపరమైన సంకుచితత్వం నాలో ఏ కోశానా లేదు. వ్యక్తిత్వాలను బట్టి తప్ప కులాల ప్రాతిపదికన వ్యవహరించే అలవాటు లేదు. అటువంటిది వుండరాదన్నదే నా మతం. సామాజిక న్యాయానికి విఘాతం కల్గుతున్నప్పుడు – అది కులం వల్ల కాని, వర్గం వల్ల కాని – ఏ పాత్రికేయుడైనా ప్రశ్నించి తీరాలి. అది సామాజిక కర్తవ్యం. నేను చేసింది కూడా అదే. తొమ్మిది మంది ఎమ్మెల్యేలుంటే తొమ్మిదీ మంది, 19 పిసిసి సభ్యత్వాలుంటే ఆ పందొమ్మిదీ; జిల్లా స్థాయిలోని ప్రతి పెద్ద పదవి, చిన్న పదవి కూడా ఒకే కులానికి కేటాయించడం కాంగ్రెస్ పార్టీ చేయదగిన పని కాదు. నీళ్లు నమలకుండా ఆ మాట చెప్పడమే నా ఉద్దేశం. రాజకీయ పార్టీలు, ప్రజా జీవితంలో వుండే నాయకులు సామాజిక న్యాయాన్ని పాటించవలసిన కర్తవ్యం కల్గి వుంటారు. అది వారి బాధ్యత. వారే ఒక కులానికి పరిమితమైనప్పుడు, ప్రశ్నించక తప్పదు. ఎవరో ఒకరు అడగకుంటే వారి తప్పు వారికి తెలిసేదెట్లా?

తతిమా కులాలలో కాని, బిసిలలో కాని, ముస్లిం మైనారిటీలలో కాని పదవులకు తగినవారు దొరకనందువల్లనే తామిట్లా ఒకే కులం వారిని ఎంపిక చేయవలసి వస్తున్నదని ఒక

తరువ 14వ పేజీలో

టపాకాయల తయారీలో నిబంధనలు ధ్వాం

జిల్లాలోని మూడు ప్రాంతాల్లో విచ్చలవిడిగా పేలుడు పదార్థాలు తయారు చేస్తున్నారు. రెవిన్యూ, అగ్నిమాపక శాఖాధికారులు వీటి తయారీదారుల వద్ద భారీ మొత్తాల్లో లంచాలు తీసుకొని నియమనిబంధనలకు పాతర వేయడం వల్ల ఇక్కడ ప్రమాదాలు పరిపాటయ్యాయి. గత మూడేళ్లుగా పేలుడు పదార్థాలు తయారు చేస్తున్న కేంద్రాలు ప్రమాదవశాత్తు పేలిపోయి పన్నెండు మంది ప్రాణాలు అనంత వాయువుల్లో కలసిపోగా, 25మందికి పైగా శాశ్వత వికలాంగులయ్యారు. మార్చి 20తేది చిల్లకూరు వద్ద పేలుడు పదార్థాలు తయారు చేస్తున్న కేంద్రంలో భారీ విస్ఫోటం జరిగి నలుగురు మరణించగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. పరిమిత సంఖ్యలో పేలుడు పదార్థాల తయారీకి లైసెన్సులు మంజూరు చేసి వుండగా, జారీ చేసిన



టపాకాయల తయారీలో కార్మికులు.

రూల్స్ పాటిస్తాం

ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారమే బాణసంచా తయారీ కేంద్రాలకు లైసెన్స్ కావాల్సిన వారు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేస్తారు.



లైసెన్స్ మంజూరు చేసేందుకు ధరఖాస్తులో పేర్కొన్న వివరాలు సక్రమంగా వున్నాయా, కేంద్రం ఏర్పాటు చేసే ప్రాంతం నివాశిత ప్రాంతాలకు దూరంగా వుందా లేదా తదితర వివరాలను పరిశీలించి అన్నీ సరిగ్గా వుంటేనే లైసెన్స్ మంజూరు కోసం సిఫార్సు చేయడం జరుగుతుంది. ఈ విషయంలో ఎటువంటి అక్రమాలు జరగడం లేదు.

– కె.ఎన్.రాధాకృష్ణ,
జిల్లా అగ్నిమాపక శాఖాధికారి,నెల్లూరు.

సంఖ్య కంటే రెట్టింపు కేంద్రాల్లో వీటిని తయారు చేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

నివాసిత ప్రాంతాలకు దూరంగా పేలుడు పదార్థాలు తయారు చేసి, అనంతరం వాటిని వేరే గోడౌన్లలో అన్ని జాగ్రత్తలు తీసుకొని భద్రపరచాలని ప్రభుత్వం విధించిన నిబంధనల్లో స్పష్టంగా వుంది. నిర్వాహకులు మాత్రం తయారు చేసిన పేలుడు పదార్థాలను గోడౌన్లలోకి తరలించకుండా తయారు చేసిన ప్రదేశంలోనే వుంచడంతో విస్ఫోటనాలు జరుగుతున్నాయి.

పేలుడు పదార్థాలను వినియోగించి బాణ సంచా తయారీ చేసేందుకు జిల్లా కలెక్టర్ లైసెన్స్ మంజూరు చేస్తారు. లైసెన్స్ మంజూరీ కోసం దరఖాస్తులు వచ్చిన తర్వాత వాటిని పరిశీలించి అభ్యంతరాలను తెలియజేయాలని జిల్లా అగ్నిమాపక శాఖాధికారికి పంపుతారు. పేలుడు పదార్థాలు తయారీ కోసం దరఖాస్తులో సూచించిన ప్రదేశం, గోడౌన్, ఎంత మోతాదులో పేలుడు పదార్థాలను వినియోగిస్తారనే విషయాలన్నిటినీ పరిశీలించి అగ్నిమాపక శాఖాధికారి లైసెన్స్ మంజూరు కోసం సిఫార్సు చేస్తారు. అగ్ని మాపక శాఖాధికారి సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ పేలుడు పదార్థాలు తయారు చేసుకునేందుకు లైసెన్స్ మంజూరు చేస్తారు. నామ్‌కే వాస్తే తనిఖీలతోనే అగ్నిమాపక శాఖ లైసెన్స్‌కు రెకమెండ్ చేస్తుంది. స్థాయిని బట్టి, తయారీ కేంద్రాన్ని బట్టి వేలాది రూపాయలు దీనికిగాను లంచాలు మెక్కుతుంది. సిఫార్సు చేయడం, లైసెన్స్ మంజూరు చేయడం వరకే అగ్నిమాపక శాఖ, కలెక్టర్ బాధ్యత. తర్వాత రెన్యువల్ చేయడం, పేలుడు పదార్థాల తయారీ కేంద్రాల పని తీరును పరిశీలించే బాధ్యత ఆయా మండల స్థాయి అధికారులదే. ఒకసారి లైసెన్స్ మంజూరు చేస్తే ప్రతి సంవత్సరం దానిని తిరిగి ఆర్డీఓ కార్యాలయంలో రెన్యువల్ చేయించుకోవాల్సి వుంటుంది. ప్రస్తుతం జిల్లాలో అధికారికంగా 16 బాణసంచా తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో నెల్లూరు నగరంలో 7, చిల్లకూరులో 5, గూడూరు సమీపంలో 1; కొడవలూరు మండలంలోని నార్తురాజుపాళెంలో 1 వున్నాయి. నెల్లూరు నగరంలో పొర్లుకట్ట ప్రాంతంలో 4, నారాయణ రావుపేటలో 1, రాజేంద్ర నగర్‌లో 1, సంతపేటలో 1 వున్నాయి.


దరఖాస్తులో పేర్కొన్న ప్రాంతాల్లో కాకుండా వేరే ప్రాంతాల్లో బాణ సంచా తయారు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, తయారీ కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా గతంలో పొర్లుకట్ట, చిల్లకూరు ప్రాంతాల్లో మూడు దఫాలు ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగింది. గతవారంలో చిల్లకూరు జాతీయ రహదారి ప్రక్కన వున్న బాణ సంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం జరిగి నలుగురు మరణించిన సంగతి తెలిసిందే.

ఈ కేంద్రం గూడూరు మండలం పోటుపాళెంకు చెందిన విజయకుమార్ అనే వ్యక్తికి చెందినది. ఈ కేంద్రానికి గతంలో లైసెన్స్ మంజూరు చేసినా,

లంచాలు మరిగారు రూల్స్‌ను మరిచారు

ప్రస్తుతం అది రెన్యువల్ కాలేదని అధికారుల విచారణలో తేలింది. గత ఏడాది మే నెలలో కూడా ఇప్పుడు ప్రమాదంలో జరిగిన ప్రదేశానికి సమీపంలో నున్న మరో పేలుడు పదార్థాల తయారీ కేంద్రంలో ప్రమాదం జరిగి ముగ్గురు మరణించారు. మూడేళ్ల క్రితం నగరంలోని సంతపేట సమీపంలో బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరిగి అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు.

ఇన్ని ప్రమాదాలు జరిగి ఇంత మంది మరణిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం తయారీదారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.



టపాకాయలు నిల్వ చేసేది ఈ షెడ్లలోనే.

ఒకసారి ప్రమాదం జరిగినప్పుడు స్పందించి అధికారులు చర్యలు చేపడితే ప్రమాదాలు పునరావృతం కాకుండా వుంటాయి. లైసెన్స్‌లను తిరిగి రెన్యువల్ చేసే క్రమంలో మరోసారి తయారీ కేంద్రాలను సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలించి నిబంధనల ప్రకారం రెన్యువల్ చేయాలి. లైసెన్స్‌లను రెన్యువల్ చేసే అధికారం ఆర్డీఓలకు అప్పగించడంతో వీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

శ్రీరామనవమి, దీపావళి పండుగల సందర్భాల్లో అనధికారికంగా బాణసంచా తయారీ కేంద్రాలు వెలుస్తాయి. ఈ కేంద్రాల నిర్వాహకుల వద్ద రెవిన్యూ అధికారులు మామూళ్లు తీసుకొని వట్టించుకోకుండా వదిలేస్తున్నారు.



తయారీ కేంద్రం ముందు అమ్మకానికి పెట్టిన తారా చువ్వలు.

మొత్తం జిల్లాలో అనధికారికంగా సుమారు 30 తయారీ కేంద్రాలు వున్నాయి. వీటిలో గూడూరు డివిజన్‌లో 10, కావలి డివిజన్‌లో 15, నెల్లూరు డివిజన్‌లో 5 వున్నాయి.

దీపావళి పండుగ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు బాణసంచా తీసుకవస్తారు. వీటిని నివాసిత ప్రాంతాలకు దూరంగా గోడౌన్లలో భద్రపరచి విక్రయించాలి. అయితే అలా కాకుండా నగరంలోని ట్రంకు రోడ్డు, పెద్దబజారు, చిన్నబజారు వంటి నివాసిత ప్రాంతాల్లో బహిరంగంగా నిల్వ చేసి విక్రయాలు జరుపుతారు. జిల్లా అధికారులు ఈ షాపులకు వెళ్లి తమకు కావాల్సిన టపాసులు ఉచితంగా తీసుకెళ్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లైసెన్స్‌లు జారీ చేస్తున్నారే గాని నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే దాని గురించి పట్టించుకునేవారే లేరు.

బాణసంచా విక్రయించేవారు, తయారు చేసే వారికి పేలుడు పదార్థాల వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికార యంత్రాంగం అవగాహన సదస్సులు నిర్వహించి సూచనలు, సలహాలు ఇవ్వాల్సి వుంది. అయితే సంబంధిత అధికారులు మాత్రం ఆ దిశగా ఏనాడూ చర్యలు తీసుకోలేదు. బాణసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదం సంభవించినప్పుడు తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో బాణసంచా తయారీ కేంద్రాల యజమానులకు; అధికారులు, నిబంధనలంటే లెక్క లేకుండా పోయింది.

బాణసంచా తయారీ కేంద్రాల పరిస్థితి ఇలా వుండగా క్వారీల్లో ఉపయోగించే పేలుడు పదార్థాల పరిస్థితి మరో విధంగా వుంది. జిల్లాలో పైదాపురం మండలంలోని పూటుకూరు, కలిచేడు తదితర గ్రామాల్లోని మైకా క్వారీలలో, పూటుకూరు గ్రామ సమీపంలోనున్న ఓపెన్ క్వారీల్లో బ్లాస్టింగ్ కోసం ఎక్స్‌ప్లోజివ్స్ ఉపయోగిస్తుంటారు. మైకా, ఓపెన్ క్వారీలన్నీ ప్రయివేటు సంస్థలకు చెందినవే. ఎక్స్‌ప్లోజివ్స్ చెన్నై నుండి దిగుమతి చేసుకొంటున్నారు. వీటిని భద్రపరిచే గోడౌన్‌లు కలిచేడు గ్రామానికి కేవలం రెండు కిలోమీటర్ల దూరం మాత్రమే వున్నాయి.

భద్రత ముఖ్యం

నెల్లూరు నగరంలో పొర్లుకట్ట ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా బాణసంచా తయారీ చేస్తున్నాను. ఇంతవరకు ఎటువంటి ప్రమాదాలు



జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాను. బయట నుంచి బాణసంచా కోసం ఆర్డర్లు వస్తేనే తయారీ చేయిస్తున్నాను. తయారు చేసిన బాణసంచాను సాయంత్రానికల్లా పంపించేస్తాను. పని ప్రారంభం దగ్గర నుంచి పూర్తయ్యే వరకు పనిచేస్తున్న వారిని గమనిస్తూ వుంటాను. నిబంధనల ప్రకారం ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకుంటున్నాను.

– నన్నం నరసయ్య,
బాణసంచా కేంద్రం యజమాని,నెల్లూరు

అనుకోని విధంగా ఏదైన ప్రమాదం సంభవిస్తే జరిగే నష్టం ఊహించరానిది. భవిష్యత్తులో పేలుడు పదార్థాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదంటారా?

భగ్నకుసుమం

11

రావినూతల సువర్ణా కన్నన్

జరిగిన కథ

కావేరి స్వంత ఇంట్లో పనులు చేయడం తప్పు కాదంటాడు భార్గవ్. అనంతరం కావేరి, శశాంక్‌లను ఊరిక్కాస్త దూరంలో వున్న వెంకటేశ్వరస్వామి గుడికి తీసుకెళ్తాడు. అక్కడి నుంచి ప్రకాశరావు గెస్ట్‌హౌస్‌కు పయనమవుతారు.

ఇక చదవండి...

నిజమే... కానీ అ వచ్చి కూడా ఏళ్లయ్యింది. ఏదో ఆలోచిస్తూ అంది కావేరి. నీకీ గెస్ట్‌హౌస్ అన్నా, ఈ తోటన్నా చాలా ఇష్టం కదూ? ఆమెనే పరిశీలనగా చూస్తూ అన్నాడు భార్గవ్. అవును చాలా ఇష్టం. చిన్నప్పుడు ఇక్కడికి తీసుకెళ్లమని మమ్మీ, డేడీలని తెగ పోరు పెట్టేదాన్ని! మరిప్పుడెందుకు రావడం లేదు! నన్నెవరు తీసుకొస్తారు? అమాయకంగా అంది కావేరి. ఎవరో తీసుకు రావడానికి నువ్వేమైనా పసిపిల్లవా? ఎప్పుడైనా నీ ఫ్రెండ్స్‌తో కలిసి వచ్చి హాయిగా కాసేపు గడపవచ్చుగా? అమ్మో! కావేరి గుండెల మీద చెయ్యించుకుంది. ఆమె కళ్లు భయంతో రెపరెపలాడాయి.

భార్గవ్ మొహం గంభీరంగా అయిపోయింది. అంకుల్! అతని మొహంలోని భావాలు అర్థంకాని శశాంక్ కంగారుగా అన్నాడు. ఈ పద్ధతి నాకేం బాగాలేదు! చిరాగ్గా అన్నాడు భార్గవ్. శశాంక్ మొహం వెలవెలబోయింది. మామయ్యా వాళ్ల విషయంలో నేను తొందర పడ్డానని చెప్పానుగా అంకుల్! అన్నాడు బాధని అణుచుకుంటూ. తొందరపడ్డావా? తొందరకాకపోతే... పోనీ పొరపాటు చేశాను! లేదు. నువ్వు పొరపాటేం చెయ్యలేదు. అంకుల్! ఎస్! నువ్వు కరెక్ట్‌గానే నేనాశించినట్టే ప్రవర్తిస్తున్నావు... కానీ కావేరే... గంభీరంగా అన్నాడు భార్గవ్. నేనేం చేశానంకుల్! వాళ్లెంత హింసలు పెట్టినా నోరెత్తకుండా భరిస్తున్నాను! గొణిగినట్టు అంది కావేరి!

అదే... అదే... పొరపాటు! అసలు వాళ్ల హింసలు నువ్వెందుకు భరించాలి! ఆ ఇల్లు నీది! ఆస్తిపాస్తులు నీవి... ఆ బిజినెస్‌లు నీవి! అలాంటి నువ్వు, నీ మీద ఆధారపడి బతికేవాళ్ల చేత మాటలు ఎందుకు పడాలి? అరిచినట్టు అన్నాడు భార్గవ్. బిత్తరపోయింది కావేరి! ఒకటి చెప్పు? ఆనాడు మీ బాబాయీ వాళ్లు మీ ఇంటికెలా వచ్చారో గుర్తుందా? మళ్లీ భార్గవే అన్నాడు. ఊ! మెల్లగా అంది కావేరి. మీ పేరెంట్స్ నిన్నెంత అపురూపంగా చూసేవారో కూడా గుర్తుందిగా? ఆ... దేవపారుజాత పువ్వులా కళ్లలె పెట్టుకుని చూసేవారు... కావేరి కళ్లలో నీళ్లూరాయి. మరి... ఇప్పుడు?

"... ...."


"ఓ పని మనిషికన్నా హీనంగా చూస్తున్నారు. దాన్ని నువ్వు తేలిగ్గా భరించి వాళ్లని మరింత ప్రోత్సహిస్తున్నావు!" మరేం చేయనంకుల్! మొదట్నించీ నేను భయస్తురాలిని. పిరికిదాన్ని... ఎవరైనా గట్టిగా మాట్లాడినా ఒణికిపోయేంత పిచ్చిదాన్ని! కావేరి గొంతులోకి దుఃఖం వచ్చేస్తోంది. ఆమెని చూస్తుంటే జాలేసింది భార్గవ్‌కి. లేచి ఆమె పక్కనే కూర్చుని, ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ... లాభం లేదు కావేరీ! నీ లాంటి వాళ్లు ఈ సమాజంలో నెగ్గుకు రావడం చాలా కష్టం! నిన్ను గయ్యాళిలా మారమని గానీ, వీధినపడి పోట్లాడమని గానీ అనను. కానీ నిన్ను నువ్వు కాపాడుకోవాలిగా అన్నాడు అనునయంగా. ఏం చెయ్యను? ఏం చెయ్యను అంటావేమిటీ... నిన్ను వెర్రి దాన్ని చేసి నిన్నాటలు పట్టించే ఆ మహేష్ వాళ్లకి ఎదురు తిరుగు! నీ జోలికి రావద్దని వార్నింగ్ ఇవ్వు! పిల్లల్ని వెనకేసుకొస్తే మీ మామయ్యా వాళ్లని కూడా వదలకు. ఈ విషయం నీకు పదేపదే చెప్తూనే వున్నాను. కానీ వయసు పెరుగుతున్నా నీలో పిరికితనం పెరుగుతోందే గానీ, తరగడం లేదు. ఇలా అయితే రేపు నలుగురిలో ఎలా తిరగ్గలవు? ఇన్ని వ్యాపారాలని ఎలా సమర్థించుకు రాగలవు? అన్నాడు భార్గవ్ గంభీరంగా.

ఆమె హడలిపోయింది. ఇవన్నీ నేను చూసుకోవాలా? అంది భయంగా. మరి? నేను చూస్తానా? లేకపోతే నీ భవిష్యత్తు అంతా ఆ రాబందుల చేతుల్లో పెట్టేసి జీవితాంతం బానిసలా బతుకుతావా? అన్నాడు భార్గవ్ చిరాగ్గా. నిస్సహాయంగా చూసింది కావేరి. అవును కావేరీ! నువ్వు భయపడుతున్న కొద్దీ వాళ్లింకా భయపెడతారు. నువ్వు ధైర్యంగా వుంటే నీ జోలికెవరూ రారు! ఉత్సాహంగా అన్నాడు శశాంక్. ప్రయత్నించాను బావా! కానీ... నేను గట్టిగా మాట్లాడినప్పుడల్లా మహి అన్నయ్యా, నా మీద చచ్చిపోయిన బల్లుల్ని, కప్పల్ని వదేస్తున్నాడు. మంచి నిద్రలో వుండగా తెల్లని గుడ్డ కప్పుకుని దెయ్యంలా అరుస్తూ మీద మీదకొచ్చి పకపక నవ్వుతున్నాడు. "పిరికిదెయ్యం" అంటూ రమ కూడా నవ్వేడిపిస్తోంది. అందుకే వాళ్లు చెప్పినట్టల్లా చేస్తున్నాను బేలగా అంది కావేరి. అందుకే నువ్వు నా గదిలో పడుకో! వాళ్ల సంగతి నేను చూస్తాను! కోపంగా అన్నాడు శశాంక్. భారంగా నిట్టూర్చాడు భార్గవ్.

చిన్నతనంలోనే కావేరి గదిలో శశాంక్ పడుకున్నాడని రాద్ధాంతం చేసిన జనార్దన్ దంపతులు ఇప్పుడు ఒప్పుకుంటారా? అన్నది జగమెరిగిన సత్యం. పోనీ కావేరినే ధైర్యం తెచ్చుకోమందామంటే, ఆమెకి బల్లులన్నా, బొద్దింకలన్నా, కప్పలన్నా ఎంత భయమో భార్గవ్‌కే కాదు, ఆమె నెరిగిన చాలా మందికి తెలుసు. "పోనీ ఒకటడుగు తాను చెప్పు? నువ్వా యింటికి ఏకైక వారసురాలివన్న సంగతి నీకు తెలుసుగా?" అన్నాడు భార్గవ్. తెలుసు! అన్నట్టు తలూపింది కావేరి. మరి ఆ మధ్య మీ పిన్ని, నువ్వనాథవనీ, నిన్ను వాళ్లే పెంచి పెద్ద చేస్తున్నారనీ చెప్పిందట. ఆ విషయం కూడా తెలుసా? తెలుసు! మరెందుకు వారించలేదు? ఎలా వారించను? నా చేతే వాళ్లందరికీ కాఫీలు ఇప్పించింది పిన్ని. పాపం! భీముడు తాత ఎంత బాధ పడ్డాడో! అంది కావేరి మరీ చిన్న పిల్లలా. నీరసం వచ్చేంది భార్గవ్‌కి... విసుగ్గా లేచి – సరే! నీ ఇష్టం వచ్చినట్టు చేసుకో! నీలో మార్పు రాదని నా కర్థమై పోయింది! ఇంక నేనేం సలహాలివ్వను? అన్నాడు విసురుగా. హడలిపోయింది కావేరి.

"ప్లీజ్ అంకుల్! మీరు కూడా అలా మాట్లాడితే నేను బతకలేను. నాకూ వాళ్ల చేత మాటలు పడ్డం, వాళ్లకి సేవలు చెయ్యడం ఇష్టం లేదు. కానీ నా పిరికితనమే నా నోరు మూసేస్తోంది. నన్నో దాసీదాన్ని చేసేస్తోంది" అంది ఏడుస్తూ. భార్గవ్ కరిగిపోయాడు. మళ్లీ ఆమె పక్కన కూర్చుని... "ఐ కెన్ అండర్‌స్టాండ్ యువర్ ప్రాబ్లమ్ కావేరీ! కానీ నువ్వు కాస్త మారాలి. నల్లతాచైనా అతి మంచిగా, పక్కకి తప్పుకు పోతే, జనం రాళ్లేసి కొడతారు. అదే బుసలు కొడితే ఆమడదూరం పారిపోతారు. అందుకే నువ్వు మరీ అంత బేలగా వుండకుండా కాస్త ధైర్యంగా వుండు. నీకు అండగా శశి, భీముడు లాంటివారు వుండనే వున్నారు!" అన్నాడు అనునయంగా. అలాగే... ప్రయత్నిస్తానంకుల్! అంది కావేరి. అన్నట్టు మరో మాట చెప్పడం మర్చిపోయాను. నువ్వు కాలేజి అవగానే... కారు డ్రైవింగ్ నేర్చుకుంటున్నావ్? నేనా..! ఎస్! నువ్వే... అన్ని ఏర్పాట్లూ నేను చేశాను. కానీ ఈ విషయం ఇంట్లో ఎవరికీ తెలియకూడదు. అలాగే! వుత్సాహంగా అంది కావేరి. తర్వాత భార్గవ్ ఓ చిన్న బాక్స్ అందించి – ఇది నా చిన్న కానుక అన్నాడు నవ్వుతూ. అది ఓ ఖరీదైన మొబైల్ ఫోన్. మీ ఇంట్లో అందరూ సెల్‌ఫోన్ పట్టుకు తిరుగుతూ ఫోజు కొడుతున్నారని నాకు తెలుసు. కానీ నేనందుకివ్వడం లేదు. ఇంట్లో జరిగిన విషయాలన్నీ ఎప్పటికప్పుడు నువ్వు నాకు చెప్పాలి. నీకేదైనా కష్టం కలిగితే వెంటనే శశికి చెప్పు! అతనంటే ఆ ఇంట్లో అందరికీ భయమే... అన్నట్టు ఈ ఫోన్ గురించి కూడా ఎవరికీ చెప్పొద్దు. లేకపోతే మనందరం రిస్క్‌లో పడిపోతాం! నవ్వాడు భార్గవ్.

కావేరీ, శశాంక్ కూడా నవ్వారు హాయిగా.



***

పది రోజులు ప్రశాంతంగా గడిచిపోయాయి. పుట్టిన రోజునాడు భార్గవ్‌తో బైటికెళ్లొచ్చాక పిన్ని, బాబాయిలతో చివాట్లు తప్పవని భయపడిన కావేరి, వాళ్లేం అనక పోవడంతో ఆశ్చర్యపోయింది. అంతేకాదు... ఆమె తన గదిలోకెళ్లి ఒంటరిగా పడుకున్నా సుమిత్ర గాని, పిల్లలు గానీ నోరు తెరవలేదు. ఇది తుఫాన్ ముందు ప్రశాంతత కాదు కదా అని భయపడింది కావేరి. శశాంక్ ధైర్యం చెప్పాడు. ఆ రోజు జనార్దన్ పెంద్రాళే ఇంటికొచ్చాడు. నిజానికి బిజినెస్ వ్యవహారాలన్నీ ఎక్కువగా భార్గవ్, తదితరులే చూసుకుంటారు. ఇతను మాత్రం యజమాని హోదాలో అటు ఇటు తిరుగుతూ వుంటాడు. పిల్లలెవరూ ఇంకా ఇల్లు చేరలేదు. ఒక్క మహేష్ తప్ప. అతగాడు పొద్దుట్నుంచీ ఊరంతా తిరిగి తిరిగి అంతకు ముందే ఇల్లు చేరాడు. పనివాళ్లు ఎవరి పనుల్లో వాళ్లున్నారు. "ఏరా! అప్పుడే కొంప కనిపించింది? దేశాటన అయిపోయిందా? వ్యంగ్యంగా అన్నాడు జనార్దన్ కొడుకునుద్దేశించి.

నా సంగతి సరే? నీ సంగతి చెప్పు? అన్నాడతను నిర్లక్ష్యంగా. అంటే? నేనూ దేశదిమ్మరిలా తిరుగుతున్నాననా నీ వుద్దేశం? అరిచినట్టు అన్నాడు జనార్దన్. ష్! అరవకండి! నలుగురూ వింటారు. మనకర్మ! ఇప్పుడు నౌకర్లకు కూడా భయపడాల్సొస్తోంది... అంటూ భర్తని గదిలోకి లాక్కెళ్లింది సుమిత్ర. పుత్రరత్నం వాళ్లననుసరించాడు. అతనీడువాడు ఇంజినీరింగ్‌లో చేరినా, కావేరి ఇంటర్‌లోనూ, చెల్లెలు టెన్త్‌లోనూ వున్నా అతగాడు మాత్రం ఇంకా టెన్త్‌తో కుస్తీలు పడుతూనే వున్నాడు. గదిలోకెళ్లగానే తలుపులు మూసి... "కావేరిలో ఏదో మార్పు కనిపిస్తోంది గమనించారా?" అంది సుమిత్ర గొంతు తగ్గించి.

"అవును దానిక్కారణం కనిపిస్తూనే వుందిగా?" నవ్వాడు జనార్దన్. ఏవిటి? అవును ప్రస్తుతం నువ్వా పిల్లని మనిషిలాగే చూస్తున్నావుగా! అంటే అంతకు ముందు నేను దాన్ని మనిషిలా చూడలేదా? కస్సుమంది సుమిత్ర. ఆవేశపడకు! "నువ్వేకాదు. మనమందరం దాన్ని ఓ జంతువుకిందో, ముష్టిదానికిందో చూశాం. ప్రస్తుతం ఆ భార్గవ్‌కి, శశిగాడికి భయపడి కాస్త మనిషికింద చూస్తున్నాం!" ఆ! అదడగాలనే చూస్తున్నాను. కానీ ఒంటరిగా మీరు దొరకలేదు. అసలు మనం వాళ్లకెందుకు దడవాలి? నిలదీసింది సుమిత్ర. క్షణం మాట్లాడలేదు జనార్దన్. ఎందుకేంటి మమ్మీ! పోతూ పోతూ పెదనాన్న మనల్ని పెద్ద రిస్క్‌లో పడేశాడుగా దరిద్రపు విల్లొకటి రాసి! చిరాగ్గా అన్నాడు మహేష్. నిజమే! పేరుకు నేను గార్డియన్ని. కానీ పెత్తనమంతా ఆ భార్గవ్, లాయర్లది! లాకర్లు కూడా మన అధీనంలో లేవు. రాబడీ మన చేతుల్లోకి రావడం లేదు. నానాతిప్పలూ పడి ఓ కోటి రూపాయలు వెనకేశాను. భారంగా అన్నాడు జనార్దన్. "ఆఫ్ట్రాల్! కోటి రూపాయలూ డబ్బా? ఇదే నేనైతే ఈ పాటికి పదికోట్లు దాచేవాడ్ని! తండ్రి వంటి అసమర్థుడు అన్నట్టు మాట్లాడాడు జనార్దన్.

కొడుకు మాటలకి ఇంతెత్తున లేచాడు జనార్దన్. అవున్రా! నేను చేతకాని వాణ్నే! అందుకే నిన్ను అలా అచ్చోసిన ఆంబోతులా వదిలేశాను. నువ్వు రోజుకు పెట్టే ఖర్చంతా లెక్కపెడితే మరో కోటయ్యేది? నీ ఈడు వాడు ఆ శశిగాడు ఇంజినీరింగ్‌లోకొచ్చినా నువ్వు మాత్రం టెన్త్ దాటకుండా గూండాలతో చేరి వూరినుద్ధరిస్తున్నావ్ అన్నాడు ఆవేశంగా.

(సశేషం)

జనానికి బూడిదేనా?

కోవూరు సహకార చక్కెర కర్మాగారం మీదుగా ముంబాయి రోడ్డుపై ప్రయాణించేవారు బూడిద కారణంగా అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. ఎన్నో సంవత్సరాల కిందట వేసిన ఈ రోడ్డు గుంటలు పడి దారుణంగా దెబ్బతినింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఈ గుంటలను పూడ్చేందుకు బూడిద తోలడంతో ప్రయాణీకులకు కొత్త కష్టాలు ప్రారంభమయ్యాయి. బూడిద తోలడం వల్ల గుంటలు యథావిధిగా వుండడంతో పాటు బూడిదమూలంగా ప్రజలను కళ్లు తెరవనీయడం లేదు. ముంబాయి రహదారి కావడంతో నిత్యం రద్దీగా వుండే ఈ రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో నివాసాలు వున్నాయి. వీరంతా బూడిద ధాటికి విల విల్లాడుతున్నారు. వాహనదారులైతే బూడిద కారణంగా వీటిని తోలుతూ కళ్లు తెరవలేక పోతున్నారు. కళ్లలో బూడిద పడుతుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనికితోడు చక్కెర కర్మాగారం నుంచి వెలువడే బూడిద కూడా జనాల ఆరోగ్యాన్ని చిదిమేస్తున్నది. అనేకమార్లు దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకొన్నా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. తక్షణం అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేసి ప్రజలను బూడిద బారి నుంచి రక్షించాల్సి వుంది.

ముడుపుల్లో ఉద్దండుడు

కలువాయి ఎస్ఐ దండకాలకు అంతే లేకుండా పోతున్నది. స్టేషన్‌కు చిన్న పని మీద వచ్చినా మామూళ్లు ఇవ్వక తప్పడం లేదు. కలువాయి మండలంలోని ఆటోలకు నెంబర్లు కేటాయించాలన్న సాకుతో ఒక్కో ఆటో వద్ద యాభై రూపాయలు వసూలు చేసి దిగమింగాడు. చివరకు పోలీసుల అమరవీరుల సంస్మరణ రోజంటూ స్థానిక నాయకుల నుంచి, ఆటో వారి నుంచి వసూలు చేసిన మొత్తం చాలక ప్రయివేటు స్కూలు విద్యార్థుల వద్ద నుంచి ఐదేసి రూపాయల వంతున వసూలు చేసి పదివేల రూపాయలకు పైగా మొత్తాన్ని తన జేబులో వేసుకొన్నాడు. దండకాల్లో నేర్పరైన ఈ ఎస్ఐకు ఇంకో అలవాటు వుంది. స్టేషన్‌కు వచ్చి తన ముందు ఎవరూ కూర్చోకూడదు. ఎవరైనా కూర్చుంటే చెలరేగి పోతాడు.

కలువాయి ఎస్.ఐ అక్రమాల జోరు

మొన్నీమధ్య ఒక ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చిన కలువాయి నీటి సంఘం అధ్యక్షుడు కుర్చీలో కూర్చోవడంతో అతనిపై లాఠీ ఝళిపించాడు. ఆనాటి నుంచి ఎవరూ స్టేషన్‌కు వచ్చినా కూర్చోకుండా వుండేందుకు స్టేషన్‌లోని కుర్చీలన్నింటినీ మాయం చేశాడు. తన దండకాలకు ఏకంగా కలువాయి దళితవాడకు చెందిన వ్యక్తిని తన బైక్‌పై తిప్పుతుంటాడు. అతను యూనిఫాంలోని కానిస్టేబుల్ మాదిరిగా చెలామణి అవుతూ పలు కేసుల్లో రాజీలు చేస్తూ దండకాలు చేసి పెడుతుంటాడు. పైరసీ సిడిల వ్యాపారుల నుంచి నెల మామూళ్లు తీసుకుంటూ చూసీ చూడనట్లు వదిలేస్తున్నాడు. ఏనాడూ ఖాకీ యూనిఫాం ధరించని ఎస్ఐ, స్టేషన్ సిబ్బంది మాత్రం ఎప్పుడూ యూనిఫాంలోనే వుండాలని హుకుం జారీ చేసినట్లు తెలిసింది. రమణ అనే కానిస్టేబుల్‌కు గత ఏడాదిగా జీతం అందనీకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీంతో ఆ కానిస్టేబుల్ ఎస్ఐ క్వార్టర్స్‌లో వుంటూ హెచ్ఆర్ఏ డ్రా చేస్తున్నాడని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణకు వచ్చిన ఆత్మకూరు సిఐని కావాలిట్టి క్వార్టర్‌లో నివాసం లేనట్లు తప్పుడు నివేదిక రాయించుకున్నాడు. ఆ మర్నాడే తన నివాసాన్ని అద్దె ఇంటికి మార్చాడు. తనపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన కానిస్టేబుల్‌పై కక్షగట్టి తప్పుడు ఫిర్యాదు పంపి కానిస్టేబుల్‌ను అల్లాడుకు బదిలీ చేయించాడు. అవినీతిమయమైన ఈ ఎస్ఐపై పుస్తాధికారులు విచారించాల్సిన అవసరం లేదంటారా?



అవినీతికి మారుపేరుగా మారిన నెల్లూరు డిఇఓ కార్యాలయం

డిఇఓ స్టాఫ్ లంచాల స్టఫ్

జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది. జిల్లా విద్యా శాఖాధికారిగా కృష్ణారావు పనిచేసిన కాలంలో సిబ్బంది కొంత జాగ్రత్తగా వ్యవహరించేవారు. ప్రతి ఫైలును క్షుణ్ణంగా చూడందే ఆయన సంతకం పెట్టక పోవడం, ఎక్కడా ఉద్యోగులు దండు కొనేందుకు ఆస్కారం లేకుండా నిజాయితీగా పనిచేశారు. ఆయన బదలీ అయ్యాక డిఇవోగా భార్గవ బాధ్యతలు చేపట్టారు. రౌతు మెత్తనైతే గుర్రం మూడుకాళ్ల మీద పరుగెత్తు తుందన్న చందంగా తయారైంది విద్యాశాఖ సిబ్బంది పని తీరు. కొందరు సిబ్బంది అయితే మరీ బరితెగించి దండకాలు మొదలు పెట్టారు. వీరికి పాఠశాలల గుర్తింపు కోసం వచ్చే కరస్పాండెంట్లు బంగారు బాతులుగా మారారు. గతంలో ఈ పాఠశాలల గుర్తింపు తదితర వ్యవహారాలు ఒక ఉద్యోగి చూసేవాడు. డిఇవోగా భార్గవ వచ్చిన తర్వాత పాఠశాలల గుర్తింపు వ్యవహారాలు చూసేందుకు మండలాల వారీగా, వార్డుల వారీగా ఉద్యోగులకు కేటాయించడంతో లంచాల గడ్డి మేసేందుకు అలవాటు పడ్డ ఉద్యోగులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. తాము చేసే దండకాలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వుండేందుకు వీరు జిల్లా విద్యాశాఖాధికారికి ఇవ్వాలంటూ బహిరంగంగా చెప్పుండడంతో కరస్పాండెంట్లు అనేక మంది కిక్కురుమనకుండా సిబ్బంది అడిగినంత ముట్టజెప్పి వెళ్తున్నారు. ఈ కార్యాలయంలో ఫైలు కదలాలంటేనే ఎంతో కొంత ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాలల గుర్తింపు పొందేందుకు గుమస్తాకు 1500, సూపరింటెండెంట్‌కు 2500, ద్వితీయ శ్రేణి అధికారులకు మూడువేల రూపాయలు అందజేయాల్సి వస్తోందని గుర్తింపు కోసం తిరుగుతున్న పాఠశాలల కరస్పాండెంట్లు వాపోతున్నారు. ఇవేగాక ఫైర్ సర్టిఫికేట్ కోసం ఐదు వేలు, శానిటరీ సర్టిఫికేట్‌కు వెయ్యి రూపాయలు, ట్రాఫిక్ పోలీసుల నుంచి పర్మిషన్ తెచ్చుకొనేందుకు రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయలు, మునిసిపల్- అధికారుల నుంచి నోఅబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం రెండువేలు, సౌండ్ సర్టిఫికేట్ కోసం గుర్తింపు పొందిన ఇంజినీర్లకు వెయ్యి రూపాయలు పాఠశాలల కరస్పాండెంట్లు ఇవ్వాల్సి వస్తోంది. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా సర్టిఫికేట్లు తెచ్చుకొనేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో పలువురు కరస్పాండెంట్లు బావురుమంటున్నారు. చివరకు విద్యాశాఖ సిబ్బంది ఎంతకు దిగజారారంటే డిఇవో పేరు చెప్పి కొంత మంది కరస్పాండెంట్ల వద్ద గ్యాస్ సిలిండర్లు తీసుకొని పోతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. భార్గవ గారు మీ పేరు చెప్పుకొని దండకాలు సాగిస్తున్న మీ సిబ్బందిని ఓ కంట కనిపెట్టండి. లేదంటే మిమ్మల్ని అన్ని విధాలా గబ్బు పట్టించే ఘనులు మీ కార్యాలయంలో వున్నారు సుమీ!

ఉదయగిరుల్లో 'ఆనం' గాలి

ఉదయగిరి నియోజకవర్గంలో ఇటీవల కాలంలో ఆనం కుటుంబ జోక్యం ఎక్కువయ్యింది. గతంలో ఎసి సుబ్బారెడ్డి, ఆనం సంజీవరెడ్డిల హయాంలో ఈ కుటుంబీకులు జిల్లా వ్యాప్తంగా రాజకీయాలు నెరపేవారు. అయితే ఆనం వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డిల ప్రాభవం మొదలైన తర్వాత వారు నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు నియోజక వర్గాలకే పరిమితమై పోయారు. రాజకీయంగా అంతో ఇంతో గూడూరు, వెంకటగిరి, కోవూరు నియోజక వర్గాల్లో వేలుపెట్టి వినోదిస్తుంటారు. అయితే ఇటీవల పరిణామాల్లో ఆనం వారు ఉదయగిరి రాజకీయాల్లోనూ జోక్యం చేసుకొంటున్నారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఉదయగిరి ప్రాంతంలోని కొందరు ఎంపిటీసిలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆనం క్యాంప్‌లోకి వెళ్లి వారి ఆదేశానుసారం ఓటిస్తామని ప్రతిజ్ఞలు చేయడం దీనికి వుదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ ఎన్నికలను పురస్కరించుకొని ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ అంకినపల్లి ఓబుల రెడ్డి తమ ఎమ్మెల్యే మాట కంటే ఆనం వారి ఆజ్ఞలే శిరోధార్యంగా వ్యవహరించిన తీరు స్థానికంగా చర్చనీయాంశమయ్యింది. మేకపాటి కోటలో పాగా వేయాలనుకొంటున్న ఆనం వారికి అక్కడి కాంగ్రెస్ నేతలు ఎలా సహకరిస్తారనేది వేచి చూడాల్సి వుంది.

మేకపాటికి ఉక్కపోత

పేదలపై పెద్దల కాటు

బడుగు, బలహీన వర్గాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు కోవూరు మండలంలోని కొందరు పెద్దలు దిగమింగుతున్నారు. అధికారులతో కలిసి వాటా తీసుకొని పేదల కడుపు కొడుతున్నారు. ఎస్జిఆర్‌వై పథకం దీనికి వుదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల వారికి స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 7వేల నుంచి 11వేల రూపాయలు ఇస్తారు. పేదలకు ఆసరాగా వుండాల్సిన ఈ పథకం అధికారులు, చోటా నాయకులకు వరంగా మారింది. చోటా నేతలు సిఫార్సు చేసిన ఒకరికో, ఇద్దరికో ఇచ్చి మిగతా యూనిట్లలో అధికారులు 50 శాతం దిగమింగగా, మిగతా యాభై శాతాన్ని చోటాలు బొక్కేస్తూ పేదల కడుపు కొడుతున్నారు. అర్హులెవరికీ ఎస్జిఆర్‌వై కింద రుణాలు దక్కిన దాఖలాలు లేవు. ఈ విషయాలు గుప్పుమనడంతో అధికారులు భుజాలు తడుముకొంటున్నారు. కీలక సూత్రధారులు సెలవు పేరుతో ముఖం చాటేశారు. గతంలోనూ మండలంలో మరుగుదొడ్ల సొమ్ము లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. 288 మరుగుదొడ్ల నిధులు ఆరగించి, రికార్డులనే గల్లంతు చేశారు. ఏ పథకం అయినా సరే అవినీతి నిరాటంకంగా కొనసాగు

తరువ 14వ పేజీలో

కాలువలనూ మింగేశారు

భూబకాసురుల వ్యాపార దాహానికి అంతేలేకుండా పోతోంది. కనిపించిన స్థలాన్ని కబ్జా చేసేస్తున్నారు. దీనికి తాజా ఉదాహరణ కోవూరు మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల దందా. కోవూరును ఆనుకొని నాలుగురోడ్ల జాతీయ రహదారి పడ్డాక భూములకు ఎక్కడలేని గిరాకీ వచ్చింది. పడుగుపాడు వద్ద ఐదు ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఓ ఘనుడు పక్కనే వున్న పంట కాలువను మింగేశాడు. ఎకరాకు పైగా వుండిన ఈ కాలువ స్థలం కోటి రూపాయలు చేస్తుంది. ఇంత దర్జాగా కబ్జా జరుగుతున్నా నీటి పారుదల శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. పెద్ద మొత్తంలో వారికి ముట్టినందువల్లే భూబకాసురులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు

కోవూరులో కబ్జా దొరలు

వ్యక్తమవుతున్నాయి. అధికారులు లంచాలు మరిగి కబ్జాదారులకు సహకారం అందిస్తుండడంతో మండలంలో సెంటు ప్రభుత్వ భూమైనా మిగిలే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు నిద్రమేల్కొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలి.

మర్రిపాడంటే మొహం మొత్తిందా?

మర్రిపాడు మండలం అంటే అధికారులకు బొత్తిగా నచ్చుతున్నట్లు లేదు. ఒక్క అధికారీ మండలంలోని ప్రజలు కష్టసుఖాల గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన మర్రిపాడు మండలం అభివృద్ధి, రాజకీయాల గురించి పక్కనబెడితే జిల్లా అధికారులు సరైన పాలనకు సహకారం అందించడం లేదు. ముఖ్యమైన ఎంపిడివో, ఎమ్మార్వో పోస్టులు రెండూ ఇన్‌ఛార్జి పాలనలోనే కొనసాగుతున్నాయి. లంచం తీసుకుంటూ ఎమ్మార్వో సస్పెండై నెల రోజులు దాటింది. ఎమ్మార్వో పోస్టును తహసిల్దారుగా మార్చడం జరిగింది. ఇంతవరకు ఆ పోస్టులో ఎవరినీ నియమించలేదు. దుత్తలూరు ఎమ్మార్వో చంద్రశేఖర్‌ను ఇన్‌ఛార్జిగా నియమిస్తే ఆయన మర్రిపాడు ముఖం చూసేందుకు ఎందుకో ఇష్టపడడం లేదు. ఎవరైనా అత్యవసరమై సంతకాల కోసం దుత్తలూరు వెళ్తే వెళ్లిన వారిని ప్రశ్నలతో విసిగించి పనిచేయకుండానే

తరువ 14వ పేజీలో

అందాల 'రా'జాలు

మహిళలు అలంకరణకు రక రకాల వస్తువులు కొత్త కొత్త వెరైటీలు మార్కెట్‌లో వస్తుం టాయి. వేసు కొనే దుస్తుల నుంచి ధరించే అలంకరణ వస్తువుల వరకు అన్నీ ఆకర్షణీ యంగా వుండాలని మహిళలు కోరుకొంటారు. మహిళల కోసం ఎన్నో ఫ్యాషన్‌లు పుట్టుకొస్తుంటాయి. బొట్టు, గాజులు, దుస్తులన్నీ ఒకే రంగులో వుండి మ్యాచ్ అయ్యేలా మహిళలు చూసుకొంటుంటారు. మగువల సగం అందం దాగుండే జుట్టును అలంకరించుకొనే రకరకాల వస్తువులు ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో వున్నాయి. పాపిడిబిళ్ల దగ్గర నుంచి హెయిర్ క్లిప్స్ వరకు ఎన్నెన్నో రకాలు ఒకదానిని మించి మరొకటి మగువుల మనసును దోచుకొనేలా వివిధ కంపెనీలు మార్కెట్‌లో ప్రవేశ పెట్టాయి. పాతకాలంలో లంగా, ఓణి కట్టుకొని పాపిడిబిళ్ల పెట్టుకొని అమ్మాయిలు అందంగా ముస్తాబయ్యేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు ధరించే దుస్తులు, అలంకరణ వస్తువులు అన్నింటిలోను అనేక మార్పులు వచ్చాయి. కొత్త కొత్త డిజైన్లతో కురులను అలంకరించుకొనేందుకు కొత్త కొత్త మోడల్ పాపిడిబిళ్లలు మార్కెట్‌లోకి వచ్చేశాయి. చంద్రముఖి హేంగింగ్స్ పేరుతో జుట్టును అలంకరించుకొనేందుకు వచ్చివున్న వాటికి ఎంతో డిమాండ్ వుంది. నెట్టెడ్ క్లాత్‌తో తయారు చేసిన మోడల్స్, మెటల్‌పై రంగురంగు రాళ్లను పొదిగిన పాపిడి బిళ్లలు, హేంగింగ్స్, తెల్లరాళ్లను అమర్చినవి, క్లాత్‌తో తయారు చేసినవి జడలను అలంకరించుకొనే ఎన్నో రకాల వస్తువులు ఆర్టీసి బస్టాండు వద్దగల నందాస్ వరల్డ్‌లో లభ్యమవుతున్నాయి. జడలను అల్లుకొనే దానిని బట్టి వివిధ రకాల జడక్లిప్‌లు, అలంకరణ వస్తువులు మగువుల మనసును దోచేస్తాయి. కొప్పు పెట్టుకొనే మహిళలకు ప్రత్యేకంగా క్లాత్‌తో తయారు చేసి వాటిపై రాళ్లు పొదిగినవి, ఫ్లవర్ డిజైన్ చేసినవి అరనై నుంచి వంద రూపాయల ధర మధ్య దొరుకుతున్నాయి. అదేవిధంగా మెటల్‌తో తయారు చేసి రాళ్లు



పొదిగినవి యాభై నుంచి రెండు వందల యాభై రూపాయల మధ్య దొరుకుతున్నాయి. కేశాలంకరణపై శ్రద్ధ, కురులను అందంగా తీర్చిదిద్దుకోవాలనుకొనే కోరికున్న మహిళలు నగరంలోని నందాస్ వరల్డ్‌కు వెళ్లొచ్చు.



ప్రెసిడెంట్స్ ఇన్ ఫ్లీజ్ కమిన్

వీనుల విందైన సంగీతం వింటూ షడ్రసోపేతమైన విందు ఆరగించడమంటే అందరికీ ఇష్టమే. మారుతున్న కాలానికి అనుగుణంగా విభిన్న రుచులతో తినేందుకు భోజన ప్రియులు మొగ్గు చూపుతున్నారు. గతంలో ఇంట్లో చేసిన ఆహార పదార్థాలను మాత్రమే తినేవారు. కాలంతో పాటు వెరైటీ వంటకాలు, కొత్త కొత్త రుచులు వుద్భవిస్తున్నాయి. ఇంటి వంటకాలపై మోహం మొత్తిన వారు హోటళ్లలో దొరికే వంటకాలను ఆరగించేందుకు కుటుంబ సభ్యులతో సహా హోటళ్లకు వెళ్తున్నారు. వెరైటీ ఆహార పదార్థాలు, మంచి భోజనానికి ప్రసిద్ధి గాంచిన నెల్లూరు పేరు, ప్రఖ్యాతులను చాటేవిధంగా శుచి, రుచికరమైన భోజనాన్ని, విభిన్న రుచులతో కూడిన వంటకాలను అందించేందుకు ఏర్పాటయ్యింది ప్రెసిడెంట్స్ ఇన్ హోటల్. విఆర్ కాలేజి, మద్రాసు బస్టాండ్ మధ్య ట్రంకురోడ్డుపై ఈ హోటల్‌పై వుంది. ఈ హోటల్‌లో ఘుమఘుమలాడే చికెన్ కర్రీ, ఫిష్‌ఫ్రై, రొయ్యల వేపుడు, చికెన్ బిరియాని, మటన్ బిరియాని వంటి వంటకాలతో పాటు, చైనీస్, తందూరితో పాటు లెక్కలేనన్ని నాన్‌వెజ్ వంటకాలు, వెజిటబుల్ ఫ్రైడ్‌రైస్, పలావ్ తదితర ఆహార పదార్థాలు రుచికరంగా అందిస్తున్నారు. పిల్లలు, పెద్దలు అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు తినే ఐస్‌క్రీమ్స్, ఫ్రూట్ జ్యూస్, అదీ ఇది అని కాకుండా అన్నిరకాలు ప్రెసిడెంట్స్ ఇన్ హోటల్‌లో దొరుకుతున్నాయి. అదేవిధంగా నెల్లూరు నగరానికి వచ్చేవారికి వసతి సౌకర్యాలు కల్పించేందుకు ముప్పయి ఐదు రూములతో లాడ్జింగ్ సౌకర్యం ఇక్కడుంది. ఈ హోటల్‌లో ఏసి, డీలక్స్ రూములతో పాటు సూట్‌లలో సకల సౌకర్యాలతో విలాసవంతంగా, ఖరీదైన ఫర్నిచర్‌తో చూడగానే ఆకట్టుకొనేలా అందాలతో ఈ హోటల్‌ను తీర్చిదిద్దారు హోటల్ అధినేత చేజర్ల వెంకటరమణారెడ్డి. 2005లో దీన్ని స్థాపించామని, ఆనాటి నుంచి సింహపురీయులకు రుచికరమైన వివిధ వంటకాలను తయారు చేసి అందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా సరికొత్త ఐస్‌క్రీమ్ పార్లర్‌ను ఏర్పాటు చేసి రకరకాల ఐస్‌క్రీమ్స్‌ను అందిస్తున్నామన్నారు. స్టార్ హోటల్‌లో వుండే సదుపాయాలతో సామాన్యులకు కూడా అందుబాటులో వుండే హోటల్‌గా ప్రెసిండెంట్స్ ఇన్‌ను చెప్పొచ్చు.






కనులకు ఇంపు గదికి సొంపు

వాల్‌పేపర్స్

ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవాలన్న తపన వుండాలే గాని మయసభలా మల్చుకోను వివిధ అలంకరణ వస్తువులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. కావాల్సిందల్లా కాసింత ఓపిక, కళాపిపాస. ఇంటిని అందమైన హరివిల్లులా మల్చను వాల్‌పేపర్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. విలువైన భవంతుల్లో అందమైన డిజైన్లు గల వాల్‌పేపర్స్ అంటించుకొంటే ఈ భవంతులు మరింత అందంగా తయారవుతాయి. ఇటీవల కాలంలో ఇళ్లను, కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దుకొనేందుకు వాల్‌పేపర్స్‌ను వినియోగించడం ఎక్కువయ్యింది. ఇళ్లలోని హాలు, బెడ్‌రూమ్‌లతో పాటు కార్యాలయాలు, స్కూల్స్, రెస్టారెంట్లలో వాల్ డెకరేషన్ పేపర్లను అంటించుకొంటున్నారు. రకరకాల అందమైన పక్షులు, జలపాతాలు, పచ్చని చెట్లు, అందమైన పెద్ద పెద్ద భవంతులు, పిల్లలను ఆకట్టుకొనేలా మిక్కీమౌస్‌లు, కార్లు, స్కూటర్లు ఇలా రకరకాల బొమ్మలతో వుండే పేపర్లు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వాల్ సీనరీస్, గార్డెన్స్‌తో వుండే పోస్టర్లు పలు రకాలు మార్కెట్‌లో వున్నాయి. వీటితో పాటు గోడలన్నింటిపై అంటించుకొనేందుకు వాల్‌పేపర్స్ వివిధ రకాల డిజైన్లలో అందుబాటులో వున్నాయి. కొత్తభవనాలను మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు, పాత భవనాలకు కొత్త రూపు ఇచ్చేందుకు వాల్‌పేపర్స్, పోస్టర్లు ఎంతగానో దోహదపడుతున్నాయనవచ్చు. ఇళ్లు, కార్యాలయాల్లో వాల్‌పేపర్లు, పోస్టర్లను అంటించి అందంగా తయారు చేసేందుకు ప్రత్యేకంగా డెకరేటర్స్ వుంటున్నారు. వీరు కోరిన ఇళ్లు, కార్యాలయాల అవసరాలు, యజమానుల అభిరుచులకు అనుగుణంగా ప్రకృతి అందాలతో నిండిన పోస్టర్లు, మంచి మంచి డిజైన్లు గల పేపర్స్‌ను అతికించి ఇస్తున్నారు. పోస్టర్లు ఆయా సైజులను బట్టి వివిధ ధరల్లో దొరుకుతుండగా, వాల్‌పేపర్స్ గదుల సైజులు, డిజైన్ల ఆధారంగా ఛార్జ్ చేస్తున్నారు.







హాట్! హాట్! హ్యాట్ ఛాట్

ఎండాకాలం ప్రారంభమైంది. ఎండాకాలంలో ఎండ వేడిమి నుంచి కాపాడుకొనేందుకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకొంటుంటారు.



ముఖ్యంగా ఎండ తీవ్రత నుంచి కాపాడుకొనేందుకు టోపీలు ఎంతగానో దోహదపడుతాయి. మామూలు రోజుల్లో టోపీలు పెట్టుకొనేందుకు ఇష్టపడని వారు సైతం ఎండాకాలంలో మాత్రం తప్పనిసరిగా టోపీలను ధరిస్తారు. టోపీలను పెట్టుకొన్నట్లయితే ఎండ వేడిమి నుంచి కొంచెం రక్షణ దొరుకుతుందని ఎక్కువ మంది టోపీలను ధరిస్తుంటారు. యువత టోపీలను ధరించేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. వీటిలో కాటన్ టోపీలు, వెల్వేట్ క్లాత్‌తో చేసిన టోపీలు, లెదర్ టోపీలు ఇలా రకరకాలు మార్కెట్‌లో వచ్చి వున్నాయి. కొన్ని టోపీలు వారి వారి తలకు తగ్గట్లుగా పెట్టుకొనేందుకు వీలుగా వుండేందుకు వెల్వెట్‌తో కలిపి వుంటాయి. గాలి వచ్చేందుకు అనువుగా వుండే టోపీలు, కాటన్ గుడ్డతో చేసిన టోపీలకు గిరాకీ ఎక్కువగా వుంది. అలాగే వాహనాలపై వెళ్తుంటే పడిపోకుండా వుండేందుకు ఎలాస్టిక్ గ్రిప్‌తో వుండే టోపీలను ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. ఎండాకాలం ప్రారంభం కావడంతో ప్రతి షాపులోనూ టోపీలు దొరుకుతున్నాయి. ముప్పయి రూపాయల నుంచి రెండు వందల రూపాయల వరకు ఇవి లభ్యమవుతున్నాయి. వివిధ రంగుల్లో దొరుకుతున్న ఈ టోపీలను చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అందరూ కొనుగోలు చేస్తున్నారు.



సుగంధాలు సుమగంధాలు





సుగంధ పరిమళాలు వెదజల్లుతుంటే ఎవరికైనా ఎంతో హాయిగా వుండి మనసు పులకిస్తుంటుంది. ఎండాకాలంలో చెమట వల్ల ప్రతి ఒక్కరికి ఇబ్బందికరంగా వుంటుంది. కళాశాలలకు వెళ్లేవారు, ఉద్యోగులు, మహిళలు, పురుషులన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ చెమట వాసన రాకుండా మంచి సువాసనలు వచ్చేందుకు తగిన జాగ్రత్తలు తీసుకొంటుంటారు. చెమట వాసన రాకుండా వుండేందుకు గాను మార్కెట్‌లోకి ఎన్నోరకాల ఫెర్‌ఫ్యూమ్స్ వచ్చి వున్నాయి. వీటిలో గుడ్డల మీద స్ప్రే చేసుకొనే సెంట్లు, శరీరంపై వాడుకొనే బాడీస్ప్రేలు, డియోడరెంట్‌లు ఇలా రకరకాల ఉత్పత్తులను వివిధ కంపెనీలు మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయి. పురుషులతో పాటు ప్రత్యేకంగా మహిళల కోసం కొన్ని కంపెనీలు ఫెర్‌ఫ్యూమ్స్‌ను తయారు చేసి అందిస్తున్నాయి. పార్క్‌అవెన్యు, అడిడాస్, పాయిజన్, పోలీస్, రాయల్‌మిరేజ్, జవాన్ మస్క్ బ్లాక్‌హార్స్‌లాంటి ప్రసిద్ధ కంపెనీలకు చెందిన సెంట్‌లు, ప్లేబాయ్, ఎల్‌పాసో, గాట్స్‌బయ్, డెనిమ్ తదితర బ్రాండ్‌ల బాడీస్ప్రేలు లభ్యమవుతున్నాయి. వీటితో పాటు సెంటెడ్ రోలర్ స్టిక్స్ అందుబాటులో వున్నాయి. అరవై రూపాయల నుంచి రెండువేల రూపాయల వరకు బాడీస్ప్రేలు, సెంట్‌లు వివిధ కంపెనీలవి మార్కెట్‌లో విరివిగా దొరుకుతున్నాయి. వేసవిలో చెమట వాసనల బారి నుంచి శరీరాన్ని సుగంధాలు వెదజల్లేలా చేసుకొనేందుకు ప్రతి ఒక్కరూ బాడీస్ప్రేలు, ఫెర్‌ఫ్యూమ్‌లు వాడుతుండడంతో అమ్మకాలు బాగా జరుగుతున్నా యని ఫ్యాన్సీ షాపుల నిర్వాహకులు చెబుతున్నారు.



బాతాఖానీ పానీపూరీ

రోజూ ఇళ్లలో తినే ఆహార పదార్థాలపై మోహం మొత్తి బయట హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, పిజ్జా సెంటర్లు, చాట్ బండార్లు తయారు చేసే రకరకాల పదార్థాలను తినేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కోవలోనే రాజస్థానీ హోట్‌వుడ్ సెంటర్లు ఆహార ప్రియుల అభిరుచులకు అనుగుణంగా కొత్త కొత్త వంటకాలను రుచి చూపిస్తున్నాయి. వీటిలో పానీపూరీ తినడానికి ఎక్కువమంది యువతీ, యువకులు ఆసక్తి చూపిస్తున్నారు. రాజస్థానీయుల ఆహారమైన పానీపూరీ నేడు అందరికీ ఇష్టమైన ఆహారంగా మారింది. గోధుమ పిండితో చిన్న చిన్న సైజుల్లో పూరీలను తయారు చేస్తారు. ఈ పూరీలకు చిన్నటి రంధ్రాలు పెట్టి అందులో వేడివేడి చింతపండు రసాన్ని వేసుకొని తింటుంటే అబ్బ... ఎంత రుచిగా వుంటాయో అది తినేవారికి మాత్రమే తెలుస్తుంది. నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ పానీపూరీ అమ్మే బండ్లు పెడతారు. కేవలం సాయంత్రం సమయాల్లోనే రాజస్థాన్ నుంచి వచ్చిన ఇక్కడ జీవనం సాగిస్తున్న వారు వీటిని తయారు చేసి వేడివేడిగా అందించేందుకు సిద్ధం చేస్తారు. చిన్నాపెద్దా, ఆడ మగ, పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ పానీపూరీలను తినేందుకు ఇష్టపడుతుంటారు. పానీపూరీతో పాటు ఇక్కడే తయారయ్యే కట్ లెట్, బిల్‌పూరీ తదితర వంటకాలు ఆరగించేందుకు ఇష్టపడని వారంటూ వుండరు. మామూలు హోటళ్లు, ఇతర టిఫిన్ సెంటర్లలో రాజస్థానీ ఆహార పదార్థాలు లభించవు. ప్రత్యేకంగా ఈ వంటకాలను అందించేందుకు రాజస్థానీయులే బండ్లపై పానీపూరీ, ఇతర ఐటమ్స్ అందుబాటులో వుంచడంతో వాటిని తినేందుకు సాయంత్రమైతే చాలు జనం గుమికూడి వుంటున్నారు. ఈ ఐటమ్స్ అన్నీ అందుబాటు ధరలో దొరుకుతుండడంతో వీటికి నగరంలో మంచి డిమాండ్ వుంది.



సెల్‌ఫోన్‌లకు భలేస్టాండ్‌లు

మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. కమ్యూనికేషన్ రంగంలో అయితే పెనుమార్పులు సంభవించాయి. ఫోన్‌లలో ఎన్నో మార్పులు వచ్చి, ఫిక్స్‌డ్ ఫోన్‌ల స్థానంలో సెల్‌ఫోన్‌లు ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆకర్షించాయి. ఎక్కడి నుంచి ఎక్కడికైనా తీసుకెళ్లగలిగేలా, ఎవరితోనైనా మాట్లాడుకొనే సదుపాయం సెల్‌ఫోన్‌ల వల్ల కలిగింది. సెల్‌ఫోన్‌లు విరివిగా మార్కెట్‌లో దొరుకుతున్నాయి. బ్లాక్ అండ్ వైట్ సెట్‌లు, కలర్ సెల్‌ఫోన్‌లు, వీడియో సౌకర్యం వుండే సెల్‌ఫోన్‌లు రకరకాలు అందుబాటులో వున్నాయి. సెల్‌ఫోన్‌లు పెట్టుకొనేందుకు సెల్‌ఫోన్ స్టాండ్స్ కొత్తకొత్త రకాలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ఇంట్లో, కార్యాలయాలు, వాహనాలలో సెల్‌ఫోన్‌లను పెట్టుకొనేందుకు ఈ స్టాండ్‌లు ఎంతో సౌలభ్యంగా వుంటుండడంతో ప్రతి ఒక్కరూ ఈ సెల్‌ఫోన్ స్టాండ్‌లను కొనుగోలు చేస్తున్నారు. కుర్చీ మోడల్, షూ, వివిధ రకాల జంతువులు, సోఫాలు, తదితర మెడల్స్‌లో సెల్‌ఫోన్ స్టాండ్‌లు ట్రంకురోడ్డులోని మహతీస్ గిఫ్ట్ పార్కులో దొరుకుతున్నాయి. యాభై నుంచి 200 రూపాయల ధరల్లో ఈ సెల్‌ఫోన్ స్టాండ్‌లు అందుబాటులో వున్నాయి. సెల్‌ఫోన్ వాడకం పెరిగిన తర్వాత సెల్‌ఫోన్ స్టాండ్‌లను వినియోగించేవారు ఎక్కువయ్యారని మహతి గిఫ్ట్ పార్కు నిర్వాహకులు రవి చెబుతున్నారు. మంచి సెల్‌ఫోన్‌ల స్టాండ్‌లు కావాలనుకొనేవారు ఈ గిఫ్ట్ పార్కును సందర్శించి కొనుగోలు చేయవచ్చు.



వారఫలాలు

తేది 31-3-2007 నుంచి 6-4-2007 వరకు రవి మీనంలో; శుక్రుడు మేషంలో; బుధ, కుజ, రాహువులు కుంభంలో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; కేతువు సింహంలో; సింహ, కన్య, తుల రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

శుద్ధ ముహూర్తాలు లేవు. అత్యవసర పరిస్థితుల్లో... 1, 6తేదీల్లో తుల లగ్నం రాత్రి 8 నుంచి 9 గంటల వరకు. 2, 4, 5 తేదీల్లో మేష, వృషభ లగ్నాలు ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ముహూర్తాలున్నాయి.

మార్చి తిథులు

చైత్ర శుద్ధ

31 శని త్రయోదశిసా.5.40గం.ల వ

ఏప్రిల్ తిథులు

1 ఆది చతుర్థశి రా.8.06గం.ల వ
2 సోమ పూర్ణిమ రా.10.40గం.లవ
3 మంగళ బ.పాడ్యమి రా.1.15గం.ల వ

చైత్ర బహుళ

4 బుధ విదియ తె.3.44గం.ల వ
5 గురు తదియ పూర్తి
6 శుక్ర తదియ ఉ.6.04గం.ల వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.

మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)



మొత్తం మీద ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బందులుండవు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. విందు, వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత, సహకారం చక్కగా వుంటుంది. తల్లి ఆరోగ్య భంగం సూచన వుంది. ఉద్యోగులకు స్థిరీకరణ, పదోన్నతి వుంటుంది. అధికారులతో సత్సంబంధాలుంటాయి. వృత్తిలోని వారికి ఆకస్మిక ధన లాభం. రాజకీయులకు, విద్యార్థులకు బాగుంటుంది.

వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)



శక్తిహీనత, మానసిక అశాంతి ఎక్కువ. తలకు గాయాలయ్యే అవకాశాలున్నాయి. బంధుమిత్రులతో సఖ్యతా లోపం వుంటుంది. సహకారం ఊహించినంతగా లభించదు. ధనాదాయ విషయంలో ఖర్చుకు అవసరమైన ధనాదాయం వున్నా కటకట అనుభూతి వుంటుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. లాటరీ తోలికి పోవద్దు. గృహోపకరణాలు కొంటారు. గృహిణులకు అనవసర వివాదాలుంటాయి. విద్యార్థులకు బాగుండదు.

మిథునం
(మృగశీర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)



ఈ రాశి వారికి ఆరోగ్య లోపం శూన్యం. బంధుమిత్ర సమాగమం చక్కగా వుంటుంది. ధనాదాయం బాగుంటుంది. రావలసిన బాకీలు వసూలవుతాయి. దగ్గరి ప్రయాణాలు లాభిస్తాయి. వ్యాపారులకు మిశ్రమ ఫలితాలుంటాయి. వృత్తిలోని వారు శ్రమ, పోటీలను ఓర్పుతో సంపాదన పొందుతారు. ఉద్యోగులకు, బాగుంటుంది. గృహిణులకు సంతానాన్ని గురించిన బాధలుంటాయి. విద్యార్థులకు ఏకాగ్రత తగ్గుతుంది.

కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)



ఆరోగ్యం చక్కగా వుంటుంది. కొందరికి మానసిక శాంతి తక్కువ. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. కుటుంబ సభ్యుల సహకారం బాగుంటుంది. నూతన బంధుమిత్ర సమాగమం వుంటుంది. ధనాదాయం ఊహించనంతగా వుంటుంది. వ్యాపారులకు చక్కనికాలం. వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. వృత్తిలోని వారికి లాభాలుంటాయి. రాజకీయులకు, ఉద్యోగులకు, గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)



చిన్న చిన్న ఆరోగ్య సమస్యలుంటాయి. కంటికి, ఊపిరితిత్తులకు సంబంధించిన బాధలుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలుంటాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. సంతాన అనారోగ్యం మనశ్శాంతి లోపాన్నిస్తుంది. నూతన ఆదాయ మార్గాలుంటాయి. స్పెక్యులేషన్ లాభించక పోవచ్చు. వ్యాపార విస్తరణావకాశాలున్నాయి. వృత్తిలోని వారికి, రాజకీయులకు బాగుంటుంది. విద్యార్థులకు బాగుండదు.

కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)



పైత్యప్రకోపం, ఒత్తిడి అధికంగా వుంటుంది. అనవసరపు వైద్య ఖర్చులుంటాయి. కుటుంబ పరిస్థితి చక్కగా వుంటుంది. అన్నివైపుల ఆదరం, సహకారం లభిస్తుంది. కొందరికి వివాహ నిశ్చయావకాశాలున్నాయి. స్పెక్యులేషన్ కలిసి వస్తుంది. ఖర్చులధికం, భాగస్వామ్యం దెబ్బతింటుంది. అధిక శ్రమకు తగిన సత్ఫలితాల్ని వృత్తిలోని వారు సాధిస్తారు. ఉద్యోగులకు చక్కనికాలం. కోరుకొన్న రీతిలో అధికారుల ద్వారా పనులు సాధిస్తారు.

తుల
(చిత్త 3,4పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)



ఆరోగ్య విషయాలు బాగుండవు. కొందరికి గర్భకోశ సంబంధమైన బాధలుంటాయి. కుటుంబంలో సఖ్యత లోపిస్తుంది. పరస్పర సదవగాహన లేనందున తీవ్ర వాదోపవాదాలుంటాయి. ధన విషయంలో కూడా ఊహించని అడ్డంకులుంటాయి. వ్యాపారులకు చక్కనికాలం. పోటీ వున్నా అధిక లాభాలుంటాయి. వృత్తిలోని వారికి సమస్యలెక్కువ. ఉద్యోగులు, గృహిణులకు బాగుండదు.

వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)



అధిక శ్రమతో పాటు వాహన ప్రమాదాలుంటాయి. ఊపిరితిత్తులకు సంబంధించిన బాధలుంటాయి. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలుంటాయి. సంతాన మూలక సంతోషం వుంటుంది. వారి ప్రతిభాపాటవం మీకు ప్రోత్సాహకరంగా వుంటుంది. మిత్రుల సాయం అంది వస్తుంది. ఆదాయం చక్కగా వుంటుంది. మార్కెట్ ధోరణులు సరిగా అవగాహనకు వస్తాయి. వృత్తిలోని వారు ముందు చూపులేక ప్రవర్తిస్తారు.

ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)



శారీరక అనారోగ్యం లేకపోయినా మానసిక శ్రమ అధికం. ఒత్తిడి అధికమయ్యే అవకాశాలున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర అవగాహన చక్కగా వుంటుంది. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. సంతాన మూలక సుఖసంతోషాలుంటాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. వ్యాపారులకు చాలా చక్కనికాలం. వృత్తిలోని వారికి పేరు, ప్రతిష్ఠలుంటాయి. ఉద్యోగులకు తమ తోటివారితో సత్సంబంధాలుంటాయి.

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)




ప్రేగులకు సంబంధించిన అనారోగ్య బాధలుంటాయి. కుటుంబంలో మిశ్రమ ఫలితాలుంటాయి. సంతానం మానసిక ఇబ్బందులకు గురిచేస్తుంది. దగ్గరివారు విరోధులయ్యే అవకాశాలున్నాయి. ధన విషయంలో లోపం వుండదు. మిత్రులు సాయం చేస్తారు. దూరదృష్టి లేక కొందరు వ్యాపారులు, ఖాతాదారులను పోగొట్టుకొంటారు. వృత్తిలోని వారికి గట్టిపోటీ వుంటుంది. ఉద్యోగులకు, గృహిణులకు, విద్యార్థులకు బాగుండదు.

కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)



జీర్ణకోశ వ్యాధుల బాధ వుంటుంది. పాత బంధుమిత్ర వర్గంతో సమాగమం వుంటుంది. ఇతర సభ్యులు అన్ని విధాలా తోడ్పాటునిస్తారు. ఆర్థిక విషయాలు చక్కగా వుంటాయి. రుణాలు తీరుతాయి. రావలసిన మొత్తాలు సమయానికి చేతికి వస్తాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులకు మంచికాలం. అన్నివిధాలా అందరి తోడ్పాటు చక్కగా వుంటుంది. వృత్తిలోని వారికి యోగకాలం. ఉద్యోగులకు శత్రువుల బెడద తప్పుతుంది.

మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)



ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా వుండాలి. ఊపిరితిత్తులు, గొంతు, చెవి, ముక్కు బాధలుంటాయి. ఇంటిలో పరస్పరం సదవగాహన వుండదు. అనవసరపు గొడవలుంటాయి. ధనాదాయం బాగుంటుంది. వ్యాపారులకు ఇబ్బందికరమైన వారం. పోటీనెదుర్కోవాలి. రావలసిన బాకీలు వసూలు కావు. వృత్తిలోని వారికి మంచికాలం. ఉద్యోగులకు కలిసి వచ్చేకాలం. గృహిణులకు బాగుండదు. విద్యార్థులకు బాగుంటుంది.

వాస్తు చక్రం! గ్రహ స్థానం!!

డా॥శోభనా ప్రద్యుమ్నరెడ్డి చెన్నై

* వాస్తు చక్రం గ్రహస్థానాల్ని వివరిస్తారా? చిత్రం ప్రచురిస్తే బాగుంటుంది.

రాజమార్తాండం, భూపాల వల్లభం, శిల్ప సూత్రం పరిశీలిస్తే వాస్తు

వాస్తు చక్రం! గ్రహస్థానం

గురు	రవి	శుక్ర
బుధ	బ్రహ్మ	కుజ
చంద్ర	శని	రా/కే

(ఉ: ఈశాన్యం, తూ: తూర్పు, ద: దక్షిణం, ప: పడమర)

చక్ర విశ్లేషణ కనిపిస్తుంది. గ్రహస్థానాలూ పదిలంగా కనిపిస్తాయి. పాఠకుల కోసం గ్రహ చక్రాన్నిస్తున్నాను.

జమీన్‌రైతు
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190
చందా
సంవత్సరానికి రూ.200లు
విదేశాలకు రూ.1000లు

కె.లక్ష్మీకాంతమ్మ గుంటూరు

* ఇంటి నిర్మాణానికీ, యజమాని పెరాలసిస్‌కూ సంబంధం వుందా?

మీ ప్లాను, వివరణ ప్రకారం ఉత్తర వాయువ్యం సెప్టిక్ ట్యాంకు త్రవ్విన 40 రోజుల్లోగానే ఆయనకు పెరాలసిస్ వచ్చింది. ఆరోగ్యాన్ని వాస్తు, జ్యోతిషాలు ప్రభావితం చేస్తాయన్నది ఓ నమ్మకం.

ఎన్.దోర్బలశర్మ నెల్లూరు

* దక్షిణం వీధి బయట, లోపల మెట్లు చాలా అవసరం. ఏ స్థానాల్లో రావాలి?

దక్షిణం ఇంటికి బాహ్య ప్రాంతంలో నైరుతిలోనూ, అంతర్మెట్లు హాల్లో నుంచి పశ్చిమ దిశలో నైరుతి, వాయువ్య స్థానాల్ని వదలి నిర్మించుకోవాలి.

డా॥స్మితాజనార్దన్ హైదరాబాద్

* శాస్త్రజ్ఞుడినైనా వాస్తులో చెప్పిన చాలా సాంకేతిక అంశాలు నచ్చాయి. అయితే సెప్టిక్ ట్యాంక్‌పై లెట్రిన్ ఎందువల్ల ఒప్పుకోరు?

ట్యాంక్‌లో గ్యాస్ ఏర్పడుతూ ఒత్తిడి కారణంగా పై గదిలోకి ప్రవేశించి ఇంటిలోని వారికి అనారోగ్యాలు కల్గిస్తుంది. క్రిములు పైకి ఎగబ్రాకి రోగకారకాలవుతాయి కూడా, అందువల్ల!

పి.తారారెడ్డి సూళ్లూరుపేట

* ఇంటి యజమాని ఆరోగ్యం కుదుట పడటానికి సలహా ఇవ్వండి?

వయసురీత్యా మీరు నైరుతి గదిని

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 6532337
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

ఉపయోగించండి. పశ్చిమ, దక్షిణాల్లో 4'×4' కిటికీలను ఏర్పాటు చేయండి. దక్షిణం పైన రెండిటుకల ప్రమాణంతో వెంటిలేటర్ ఏర్పాటు చేసుకోండి.

షేక్ అన్వర్‌హుస్సేన్ నెల్లూరు

* తూర్పు ఇంటికి పడమరలో తగ్గు ఎత్తున్న లెట్రిన్ బాత్రూములు వచ్చాయి. అలా రావచ్చా?

ఇల్లు శ్లాబుకు ఒక అంగుళం ఎత్తులో పశ్చిమ నిర్మాణాలు నిర్మించుకోవాలి. అలా వీలు కానప్పుడు, రెండవ అంతస్తు నిర్మాణమప్పుడు ఈ హెచ్చు తగ్గుల్ని సరిచేసుకోవాలి.

కవిత

మరలిరాని లోకాలకు

నవమాసాలు గర్భంలో భద్రంగా దాచి
కష్టాల నొప్పులను ఆనందంగా భరించి
వేవిళ్ల వాంతులతో పులకించిపోయే అమ్మ
భువి పైకి బిడ్డలను తెచ్చే అమ్మ
బిడ్డల స్పర్శతో పరవశించే అమ్మ
చనుబాలు పాపాయి కందించి పులకించి పోయే అమ్మ
పాపాయి కేరింతలను గుండెపై హత్తుకొని
తన్మయం చెందే అమ్మ
అమ్మ ఒడిలో ఓలలాడిన పాపాయి
అమ్మ ఒడినే మరచి
అమ్మ మనస్సును గాయపరచి
అమ్మ గుండెనే తన్ని
కిరాతక కసాయి వానికి ప్రతీకగా
అమ్మ హృదయాన్ని గాయపరచి
కల్లోలితం చేసి, విష వలయాలను విరజిమ్ముతూ
మనసంతా కఠోర కఠిన శిలలా
అడుగడుగున అవమానపరుస్తూ
మస్తిష్కంలో అమ్మ బతుకే భారమై
అమ్మ ఉనికే గండమై
అమ్మ నీడే ఓ భూతంలా
ఫణికిరాని ఓ విస్తరాకులా
ఆమె బ్రతుకు చివరకు ఓ నరకమై
మరణశయ్యపై రాలిన వండుటాకులా
రాలిపోయే...
సాగిపోయే... కానరాని... మరలిరాని లోకాలకు...

– కె.ఎన్.కుమార్, జిప హైస్కూల్, జలదంకి

గిరిజనం - దళారీమయం

సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కంటే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా గిరిజనులు వెనుకబడి వున్నారు. గిరిజనులను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ కూడా గిరిజనుల దరిచేరకుండా దళారుల పాలవుతున్నాయి. రాజకీయుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి, దళారుల రంగప్రవేశం వల్ల గిరిజనులకు సంక్షేమ పథకాల ఫలాలు అందకుండా పోతున్నాయి. దీంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరకుండా పోవడంతో పాటు గిరిజనుల సంక్షేమం కోసం కేటాయిస్తున్న కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం జరిగి అధికారుల, రాజకీయ నాయకులు, దళారుల జేబుల్లోకి వెళ్లిపోతున్నాయి. జిల్లాలో రెండు లక్షల 32 వేల 251 మంది గిరిజనులు వున్నారు. వీరిలో పురుషులు లక్షా 23వేల 554 మంది, స్త్రీలు లక్షా 18వేల 703 మంది వున్నారు. పురుషుల్లో అక్షరాస్యత 20 శాతం కాగా, మహిళలు 11 శాతం అక్షరాస్యులుగా వున్నారు. ప్రస్తుతం పురుషులు చేపల వేట, కూలీ పనులు చేస్తుండగా, మహిళలు ఇళ్లల్లో పాచిపని, చేపలు విక్రయించడం వంటి పనులు చేస్తున్నారు. ఏ రంగంలో కూడా ఎటువంటి వంటి ప్రాతినిధ్యం లేకపోవడంతో యానాదులు నిలకడలేని జీవనం సాగిస్తున్నారు. గిరిజనులను చైతన్యపర్చాల్సిన అధికారులు ఎసి రూములు విడిచి బయటకు రావడం లేదు. గిరిజనుల అభివృద్ధికి 2002 సంవత్సరంలో నెల్లూరులో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నెల్లూరుతో పాటు ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాలను కూడా ఈ ప్రాజెక్టు పరిధిలో చేర్చారు. సంక్షేమ పథకాలు మంజూరు, అమలు, పర్యవేక్షణ కోసం ప్రాజెక్టు అధికారితో పాటు అవసరమైన సిబ్బందిని కూడా ప్రభుత్వం నియమించింది. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులు ఐటిడిఏకు కేటాయిస్తున్నా అభివృద్ధి మాత్రం కనపడడం లేదు. నాలుగు జిల్లాలలో సంక్షేమ పథకాల అమలు, పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మాత్రం నెల్లూరు నగరం దాటి వెళ్లడం లేదు. అధికారులు, సిబ్బంది పర్యటనలకు నాలుగు వాహనాలు ఐటిడిఏ అద్దెకు తీసుకుంది. ఈ వాహనాలను కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాల్సి వుండగా స్వంత పనులకు వాడుతుంటూ క్యాంపుల పేరుతో వేలాది రూపాయలు డ్రా చేసుకొంటున్నారు. జిల్లాలో ఏ మండలంలో గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్నారో, వారికి ఏ సంక్షేమ పథకాలు అమలు చేస్తే జీవన పరిస్థితులు మెరుగుపడతాయో అనే వివరాలను కూడా ఇక్కడ అధికారులు చెప్పలేక పోతున్నారు. జిల్లాలో చాలామంది గిరిజనులు ఐటిడిఏ కార్యాలయం మెట్లు కూడా ఎక్కలేదంటే ఆశ్చర్యం కలగక మానదు.

ఒకవేళ ఎవరైనా ఐటిడిఏ రుణం కోసం వెళ్తే సంబంధిత సెక్షన్ గుమస్తాకు, విచారణ అధికారికి మామూళ్లు సమర్పించందే ఫైలు ముందుకు కదలదు. కొంతమంది సిబ్బంది మాత్రం నేరుగా లబ్దిదారుల నుంచి మామూళ్లు తీసుకోకుండా దళారులను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా వసూలు చేసుకొంటున్నారు.

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్ల భవనాల మరమ్మత్తులు చేపట్టడానికి ఐటిడిఏలో ఇంజినీరింగ్ విభాగాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విభాగంలో ఒక డిఇ, పలువురు ఎఇలు వున్నారు. హాస్టళ్ల మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయడం దగ్గర నుంచి నిధులు మంజూరు, పనులు చేయడం వరకు ఈ విభాగం సిబ్బంది పాల్పడుతున్న అవినీతి అక్రమాలకు అడ్డే లేకుండా పోయింది. హాస్టళ్ల మరమ్మత్తు పనులు కాంట్రాక్టర్‌లకు అప్పగించాల్సి వున్నప్పటికీ, ఇంజినీర్లే పనులు చేసి కాంట్రాక్టర్ల ద్వారా చేసినట్లు రికార్డులు తయారు చేసి లక్షలాది రూపాయల బిల్లులను డ్రా చేస్తున్నారు. ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది చేపట్టే పనులకు నేరుగా హైద్రాబాద్ నుంచే నిధులు విడుదలవుతుండడం, ఇక్కడ పర్యవేక్షించే ఉన్నతాధికారి లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధిక మొత్తానికి ప్రతిపాదనలు తయారు చేసి తక్కువ నిధులతో పనులు పూర్తి చేసేస్తున్నారు.

ఐటిడిఏ ద్వారా వ్యక్తిగతరుణాలు, మైక్రో క్రెడిట్, భూమి కొను గోలు, అభివృద్ధి పథకాలు, పండ్ల తోటల పెంపకం, ఆటోరిక్షాలు, కార్లు, కొనుగోలుకు రుణాలు, బోరు బావులు, ఆయిల్ ఇంజిన్ కొనుగోలు తదితర యూనిట్ల ఏర్పాటుకు రుణాల్లు మంజూరు చేయాలి. కాని అర్హులకు ఇవి మంజూరు చేయక, అనర్హులకు వీటిని ఇవ్వడం మూలంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి మేలు జరగడం లేదు.


సంక్షేమం మిథ్య



అరుదూరు గంగయ్య
పెదచెరుకూరు గిరిజనకాలనీ

గిరిజనుల సంక్షేమం కోసం నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసిన ఐటిడిఏ ఆఫీసు ఎక్కడుందో ఇంతవరకు నాకు తెలియదు. కూలీ పనులు చేసుకుని ఏ పూటకు, ఆ పూటకు తింటున్నాం. ఊరి చివర గుడిసె వేసుకుని జీవిస్తున్న నాపై ఇటీవల ప్రభుత్వం దయచూపి గుంటగా వుండే ప్రాంతంలో ఇంటి నివేశన స్థలం ఇచ్చింది. ఆ గుంటను పూడ్చు కొనేందుకు డబ్బులు లేవు. ఐటిడిఏ అధికారులు, ఏనాడూ కూడా మా గిరిజన కాలనీని సందర్శించలేదు.

కరుణ చూపరు




శింగనశెట్టి రమణయ్య
ఇరుగాళమ్మ గిరిజన సంఘం, నెల్లూరు

చేపలు పట్టుకొనేందుకు వలలు మంజూరు చేయమని దరఖాస్తు చేసి ఐటిడిఏ కార్యాలయం చుట్టూ తిరిగినా సిబ్బంది పట్టించుకోలేదు. మూడు నెలల క్రితం నుంచి వలల మంజూరుకు రుణం ఇవ్వమని అర్జీ ఇస్తే సమాధానం చెప్పే దిక్కు లేదు. బ్యాంకుకు పొమ్మని ఒకరు, మామూళ్లు ఇవ్వమని మరొకరు వేధించారు. ప్రాజెక్టు అధికారిని కలిసి మాట్లాడదామంటే అందుబాటులో వుండడం లేదు. వీరి చుట్టూ తిరిగే ఓపిక లేక బయట అప్పు తీసుకుని చేపల వల కొనుగోలు చేశాను.

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

జగడం - పరమ దరిద్రం

మూడేళ్ల క్రితం 'ఆర్య' వంటి విజయవంతమైన చిత్రాన్ని తీసి ట్రెండ్ సెట్టర్‌గా పేరు తెచ్చుకొన్న దర్శకుడు సుకుమార్, చాలా గ్యాప్ తీసుకొని తీసిన పరమచెత్త చిత్రం జగడం. ప్రఖ్యాత శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రతి మనిషిలో జంతు ప్రవృత్తి వుంటుందని చెప్పిన సూత్రాన్ని ఈ చిత్రానికి మూలం చేసుకొని, మరో బ్రెజిల్ చిత్రంలోని సన్నివేశాలను కాపీ చేసినా 'జగడం' జనరంజకం కాలేదు. దీనికి పూర్తిగా దర్శకుడిదే బాధ్యత అని చెప్పాలి. సమాజంలో రౌడీలు, గుండాలు యువతకు ఆదర్శప్రాయులవుతున్నారని చెప్పడానికి సుకుమార్ ఎంచుకొన్న హీరో రామ్. ఇతను పిట్టంత మనిషి. ఇతనికి ప్రత్యర్థులుగా కాకలు తీరిన యోధులు ప్రదీప్ రావత్, తన పాత్రలో జీవించిన రవికుమార్ చౌదరి, సత్యప్రకాష్ వంటి వారితో ఢీకొట్టేలా పెట్టడంతో బ్యాలెన్స్ కుదరలేదు. కథ అన్నాక చిత్రంలోని అన్ని పాత్రల చుట్టూ తిరగాలి. అప్పుడే చిత్రం చూడబుద్ధేస్తుంది. జగడం చిత్రమంతా హీరో 'రామ్' చుట్టూనే తిరుగుతుంది. ఏ సమాజంలోనైనా ఒక వ్యక్తి రౌడీగా మారను ఏదో ఒక సామాజిక కారణముంటుంది. ఈ చిత్రంలో ఫ్యాషన్ కోసం హీరో రౌడీగా రూపుదిద్దుకొంటాడు. ఎంచుకొన్న కథనానికి సరైన స్క్రీన్‌ప్లే ఫ్రాసుకోవడంలోనూ దర్శకుడు విఫలం కావడంతో సినిమాకు వెళ్లిన ప్రేక్షకులు ఎప్పుడు ముగుస్తుందా అనే అసహనానికి లోనవుతారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఇషా పరీ పీక్ పర్ఫార్మెన్స్ ఇచ్చింది. దీనికితోడు ఆమె హీరోను డైరెక్ట్‌గా ముద్దు పెట్టుకోవడం, కంట్లో నలక నాలుకతో తీయడం, పెళ్లికి ముందు దేనికైనా రెడీ వంటి డైలాగులు వల్లించిన తీరు చూడచక్కగా లేదు. ఎటిఎం కేంద్రాలను వ్యభిచార కేంద్రాలుగా ఉపయోగించుకోమని యువతకు దర్శకుడు ఇచ్చిన సలహా పరమ గలీజుగా వుంది. ఈ చిత్రంలో పాటలు చంద్రబోస్, సాహితి రాశారు. కాని ఇవి తెలుగు పాటలు మాదిరి లేవు. ఈ పాటల్లో 80 శాతం ఇంగ్లీషు పదాలే. రచయితలకు తోడు సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ వీటిని ఇంగ్లీషు ఆల్బమ్స్‌లోని పాప్ పాటల్లా మలచి పెట్టాడు. కాపీ మరీ మక్కీకి మక్కీ అయితే దేవిశ్రీ ప్రసాద్ ఎందుకు? ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకుడు అన్నీ సుకుమారే. హాస్యానికి తావు లేకపోవడం, మనసును తాకే మాటలు కరవవ్వడం వల్ల ఈ సినిమా చూస్తుంటే దాక్యుమెంటరీ మాదిరి అనిపిస్తుంది. ఓ రెండు పాటల్లో వ్యాంప్ డ్యాన్సర్లను పెట్టినా వారు ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయారు.



జగడం చిత్రంలో రామ్, ఇషా

చిత్ర కథలోనికి వెళ్తే శీను (రామ్)కు జనంలో ప్రత్యేక గుర్తింపు వుండే రౌడీలంటే ఇష్టం. దీనికిగాను తాను చిన్న చిన్న వీధి గ్యాంగుల్లో చేరి అల్లాటప్ప పనులు చేసి బుట్టు మాణిక్యం (ప్రదీప్ రావత్) గ్యాంగ్‌లోని గడ్డన్న (దర్శకుడు రవికుమార్ చౌదరి) దృష్టిలో పడతాడు. దీంతో గడ్డన్న, శీను బ్యాచ్‌కు చాంద్రాయణగుట్టలో జెండాలు మార్చే పనిని అప్పజెబుతాడు. ఈ పనిలో వుండగా అన్వర్ భాయ్ ముఠా వీరిపై దాడి చేయడంతో తెలివిగా దాన్ని ఎదుర్కొని, మాణిక్యం అడ్డాకు పోగలుగుతాడు. ఇంతలో హీరోయిన్ సుబ్బులక్ష్మి (ఇషా) తన స్నేహితురాలి భూతగాదా వ్యవహారాన్ని పరిష్కారం చేయమని హీరోను కోరుతుంది. ఈ వ్యవహారాన్ని మాణిక్యం డీల్ చేస్తుంటాడు. అనుకోని పరిస్థితుల్లో ప్రేయసి ఒత్తిడి మూలంగా ఈ స్థలంలో శీను గ్యాంగ్ కాలుపెట్టి, మాణిక్యాన్ని ఎదుర్కొంటుంది. దీన్ని తట్టుకొని మాణిక్యం బ్యాచ్ శీనుకు హాని చేయ తలపెడితే కార్పొరేటర్ కాంతక్క (తెలంగాణ శకుంతల) సాయం చేసి ఎమ్మెల్యే పి.వి.ఆర్. (తనికెళ్ల భరణి) దగ్గరకు మధ్యస్థానికి తీసుకెళ్తుంది. కాని మధ్యస్థం కుదరదు. రాజకీయాల్లోకి రావాలని తలపోస్తుండే మాణిక్యం ఈ వ్యవహారంలో ఒక అడుగు వెనక్కు చేసినట్లు కనబడతాడు. హీరోయిన్‌ను శ్రీశైలంలో పెళ్లి చేసుకోవాలని తీసుకెళ్లిన శీను బ్యాచ్‌పై మాణిక్యం బ్యాచ్ దాడి చేస్తుంది. తృటిలో తప్పించుకొన్న శీను, మాణిక్యంపై కక్ష తీర్చుకోవాలనుకొంటాడు. ఈ సమయంలోనే శీను బ్యాచ్‌తో తిరుగుతుండే అతని 12 ఏళ్ల తమ్ముడు, శీను పిస్టల్‌తో ఆషామాషీగా మాణిక్యం మనిషి యాదవ్ (సత్యప్రకాష్)ను కాల్చి చంపుతాడు. పోలీస్ కమిషనర్ (ప్రకాష్ రాజ్) – శీను, మాణిక్యం వద్ద రాజీ కుదర్చాలని కూర్చోబెట్టినా, మాణిక్యం, శీను సోదరుడ్ని చంపేస్తాడు. దీంతో రెచ్చిపోయిన శీను, మాణిక్యాన్ని పెద్దమ్మ జాతరలో జనం ముందర చంపి, రౌడీయిజాన్ని ఎంచుకొన్నందుకు పశ్చాత్తాపపడుతూ కుప్పకూలడంతో చిత్రం ముగుస్తుంది.

తన స్థాయికి మించిన పాత్ర చేయను హీరో రామ్ కష్టపడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆయన పలికిన డైలాగులు అర్థం చేసుకోను ప్రేక్షకులు కష్టపడాలి. ప్రదీప్ రావత్ విలన్‌గా బ్రహ్మాండంగా నటించాడు. ఆయన అసిస్టెంట్ గడ్డన్నగా దర్శకుడు రవికుమార్ చౌదరి నటించిన తీరు బాగుంది. దర్శకుని బదులుగా రవికుమార్ చౌదరి విలన్‌గా ప్రయత్నించడం బెటర్. జగడం సినిమాకు తగ్గట్టుగా విజయన్ ఫైట్స్ లేవు. రత్నవేలు మాత్రం మంచి కెమెరా పనితనం చూపాడు. జందుబామ్ సీసాతో ఈ సినిమాకు వెళ్లే సాహసం చెయ్యొచ్చు.



ప్రేమతో పెళ్లి

లక్ష్మీకళ్యాణంలో హీరోయిన్ కాజల్ తెలుగు ప్రేక్షకులను బాగా ఆకట్టుకొంది. కాజల్‌ను వ్యక్తిగత విషయాలు చెప్పమంటే నేను పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో పుట్టి పెరిగాను. నాన్న సుమన్ అగర్వాల్. ఆయన టెక్స్‌టైల్ బిజినెస్‌మేన్. అమ్మ ఇంట్లోనే వుంటుంది. వ్యాపారరీత్యా ముంబాయి వచ్చాక బ్యాచ్‌లర్ ఆఫ్ మాస్ మీడియాతో పాటు థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకొన్నాను. దర్శకుడు తేజ గారిచ్చిన సూచనలు, ధైర్యం, ప్రోత్సాహాల వల్ల పాత్రకు తగ్గట్టుగా నటించగలిగాను; ప్రేక్షకుల అభిమానం పొందగలిగానంది. ప్రేమ, పెళ్లిళ్లపై అభిప్రాయం చెప్పమంటే అవి తప్పని చెప్పను. కానీ నేనింతవరకు ప్రేమ జోలికి వెళ్లలేదు. మున్ముందు వెళ్తానేమో చెప్పలేను. ఒకవేళ నన్ను ప్రేమగా చూసుకొనే వ్యక్తి తారసపడినప్పుడు పెద్దల అంగీకారంతోనే ప్రేమ పెళ్లి చేసుకొంటానంది.



మ.మ.మాస్ డ్రెస్ కోడ్

లేటెస్ట్ ట్రెండ్‌కు తగ్గట్టుగా కాస్ట్యూమ్స్ ధరించడంలో హీరో వాగార్జునది ప్రత్యేక శైలి. ఆయన ధరించే దుస్తులు ట్రెండ్ సృష్టించే విధంగా వుంటాయి. ఆధీ విషయాన్ని గతవారం వెల్లారు వచ్చిన వాగార్జున వద్ద ప్రస్తావిస్తే ప్రత్యేకంగా ఏమీ లేదండీ, చాలీచల్లగా నాకున్న అవకాశాలనన్నారు. సినిమాల్లోకి వచ్చాక ప్రత్యేకంగా వచ్చిన ఇంట్రస్ట్ కాదిది. చిన్నప్పటి నుంచి బట్టల విషయంలో నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేవాడిని. కాలేజీలో కూడా ఈ విషయంలో నాకు మంచి మార్కులు పడుతుండేవి. సినిమా ల్లోకి వచ్చాక దీనిమీద శ్రద్ధ మరింత ఎక్కువయ్యింది. నేను బయటకు వెళ్లినప్పుడు యూత్ ఫ్యాషన్స్ గమనిస్తూ వుంటాను. అదేవిధంగా ఫ్యాషన్ మ్యాగజైన్స్ చూస్తాను. వీటన్నింటిని గమనించి మన నేటివిటీని కూడా జోడించి వాకాస్ట్యూమ్స్ డిజైన్ చేయించుకొంటానన్నారాయన.



దేనికైనా సై

భాగ్యలక్ష్మి బంపర్ డ్రా చిత్ర విజయంతో సీమశాస్త్రితో పాటు మరో రెండు చిత్రాల్లో అవకాశాలు దక్కించుకొన్న ఫర్జానా అన్నిరకాల పాత్రల పోషణకు తాను సిద్ధమంటుంది. యువ హీరోలతో డ్యూయట్ సాంగ్‌లు చేయడమంటే చాలా ఇష్టం. రాణీముఖర్జీ, కాజోల్ లా ప్రేమ, సెంటిమెంట్, అనుబంధాలున్న చిత్రాలు చేయడమంటే నాకు ఎంతో ఇష్టం. విజయశాంతిలాగా కాస్త ఫైట్... మరికాస్త గ్లామర్ మిక్స్ చేసిన క్యారెక్టర్లు చేయడానికి సై అంది. ఎవరినైనా ప్రేమించారా అంటే నాకు నచ్చినవాడు నాకింకా కంటపడనే లేదు. ఒక్క ప్రేమ కవిత వినిపించనే లేదు. తనకు తానుగా నన్ను చూసి నవ్వనూ లేదు. అందుకే పిచ్చి కలలు కనకుండా హాయిగా నిద్రపోతున్నట్లు చెప్పుకొచ్చింది.

పీట్టుకోల్పోని త్రివిక్రమ్ శ్రీనివాస్

కథకుడు, రచయితగా వుండి దర్శకునిగా మారిన త్రివిక్రమ్ శ్రీనివాస్ పరిశ్రమలో తన పట్టు కొనసాగిస్తున్నాడు. ఆయన దర్శకత్వం వహించిన నువ్వే నువ్వే, అతడు చిత్రాలు బాగానే ఆడాయి. అతడు చిత్రం హీరో మహేష్ బాబును అగ్ర స్థాయికి తీసుకెళ్లి నిలబెట్టింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న చిత్రానికి దర్శకునిగా పనిచేస్తున్న త్రివిక్రమ్, మహేష్‌బాబుతో ఈయేడాదే 'హరే రామ హరే కృష్ణ' చిత్రాన్ని తీయనున్నారు. ఈ చిత్రానికి సుమంత్ ఆర్ట్స్ ప్రొడక్షన్ అధినేత ఎం.ఎస్.రాజు నిర్మాత. ఎమ్మెస్సీ గోల్డ్ మెడలిస్ట్ అయిన త్రివిక్రమ్ శ్రీనివాస్ రచయిత, దర్శకునిగా రాణించడం తమాషాగా వుంది కదూ.

సంతోషమే సగం బలం



చక్కటి రూపం, అంతకు మించి ఆకట్టుకొనే అభినయం ఖుషీ ఫేం భూమిక స్వంతం. భూమిక తక్కువ చిత్రాల్లో నటించినా ఆమెకు బోలెడంత మంది అభిమానులున్నారు. ఇటీవల ఈమె ఉత్తరాది చిత్రాల వైపు కూడా చూస్తోంది. హిందీయే కాదు. అటు పంజాబీ చిత్రాల్లోనూ ఆమె అవకాశాల్ని అందిపుచ్చుకొంటోంది. మాతృభాష పంజాబీయే కాబట్టి భాషా సమస్య కూడా తనకు లేదంటుంది. తమిళంలోనూ రెండు చిత్రాల్లో నటిస్తున్నట్లు చెప్పింది. నటిగా తనకు వచ్చిన గుర్తింపు విషయమై మాట్లాడుతూ నేను బైటికి వెళ్తే ఫ్యాన్స్ నన్ను చుట్టుముట్టేస్తారు. అదో మధురానుభూతి. చిన్నప్పటి నుంచీ ఎప్పుడూ నా చుట్టూ నలుగురుండాలనే కోరిక ఎక్కువ. నాపేరు అందరికీ తెలియాలని ఆశ. ఇవాళ ఇన్ని భాషల్లో ఇంతమంది అభిమానులను చూస్తుంటే నా కల నెరవేరిందనిపిస్తుంది. చాలామంది నన్ను 'మిస్సమ్మ' అని పిలుస్తుంటే చెప్పలేనంత హాయిగా అనిపిస్తుంటుంది. అదేవిధంగా చిన్నపిల్లలు ఆటోగ్రాఫ్ అడుగుతుంటే కూడా ఎంతో ఉల్లాసంగా వారికి ఆటోగ్రాఫ్‌లిచ్చేస్తుంటాను. నటిగా నా జీవితం నాకు పూర్తి సంతృప్తిని ఇచ్చినట్లు చెప్పుకొచ్చింది భూమిక.

ఛార్మి, ఇలియానా పక్క చూపు

దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెత యువ కథానాయికలు ఛార్మి, ఇలియానాలు బాగా తలకెక్కించుకొన్నారు. ఛార్మికి పెద్ద హీరోల సరసన నటించే ఛాన్స్ దొరికినా ఎందువల్లో కొత్త చిత్రాల్లో మాత్రం అవకాశాలు దొరకడం లేదు. దీంతో కన్నడ పరిశ్రమ వైపు ఈమె దృష్టి సారించింది. తెలుగులో ఘన విజయం సాధించిన లక్ష్మీ చిత్రం ఇప్పుడు కన్నడలో రీమేక్ అవుతోంది. దీన్లో నటించను ఛార్మి అంగీకరించింది. బొమ్మరిల్లు కన్నడ రీమేక్‌లోనూ ఛార్మి నటిస్తుంది. దేవదాసు, పోకిరి వంటి పెద్ద హిట్ చిత్రాల్లో నటించిన ఇలియానాను ఖతర్నాక్ చిత్రం బాగా దెబ్బకొట్టింది. తెలుగులో పెద్దగా చిత్రాలు లేకపోవడంతో ఆమె రెండు కన్నడ చిత్రాల్లో నటించను ఒప్పుకొంది. వీరిద్దరూ కన్నడ చిత్రాల్లో బిజీ అయితే తెలుగు పరిశ్రమకు మళ్లీ హీరోయిన్ల కొరత వెన్నాడడం ఖాయం.





ఓన్లీ టాప్ హీరోస్



నిత్యం వార్తల్లో వుండే సెక్సీగాళ్ రాఖీసావంత్ బిగ్‌బాస్ టీవిషో ద్వారా మంచి పాపులారిటీని సంపాదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో అవకాశాలు లేకపోయినప్పటికీ భోజ్‌పురి చిత్రాల్లో నటిస్తానంటుంది. అయితే రవికిషన్, మనోజ్‌తివారి వంటి స్టార్ల సరసనే చేస్తానంది. తన చుట్టూ పలు వివాదాలు అల్లుకోవడం వల్లే సరైన అవకాశాలు రావట్లేదని రాఖీ ఆవేదన వ్యక్తం చేస్తోంది. హిపోక్రసీ, రెండు విధాలుగా ప్రవర్తించడం అనేది నాకు అసలు చేతకాదు. ఈ బలహీనత తనను పలు వివాదాల్లోకి లాగుతుందని వాపోయింది. సెక్సీ ముద్ర చెరుపుకోవాలని వుంది. అభినయానికి అనువైన పాత్రలిస్తే పోషించను రెడీ. ఎన్నాళ్లుగానో బందిపోటు రాణి పూలన్‌దేవిగా నటించాలని మనసులో బలమైన కోరిక నాటుకొని వున్నట్లు చెప్పింది.

వాటర్‌తో గుర్తింపు



తెలుగులో టక్కరిదొంగ చిత్రంలో నటించిన హీరోయిన్ లీసారేకు అరుదైన గౌరవం దక్కింది. ఈమె నటించిన వాటర్ చిత్రాన్ని ఆస్కార్ పోటీల్లో ప్రదర్శించడంతో లాస్ ఏంజిల్స్‌లో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చింది. ఈ విషయమై లీసారే మాట్లాడుతూ ఆస్కార్ పురస్కారం వాటర్ చిత్రానికి లభించకున్నా బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా వుంది. రెడ్‌కార్పెట్ మీద నేను, దర్శకురాలు దీపామెహతా, జాన్ అబ్రహాం, సీమాబిస్వాస్ నడిచి వెళ్లడం సరికొత్త అనుభూతి. వాటర్ చిత్రం ద్వారా నాకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. ఆంగ్ల, హిందీ చిత్రాల్లో నటించే అవకాశాలొస్తున్నాయి.

కొత్త పాత్రలో రక్షిత

తెలుగులో ఇడియట్, శివమణి, ఆంధ్రావాలా, నిజం చిత్రాల్లో నటించిన రక్షిత కన్నడ దర్శకుడు ప్రేమ్‌ను ప్రేమించి ఈ నెలలో పెళ్లి చేసుకొంది. ఈ వివాహానికి తెలుగు, కన్నడ చిత్ర రంగాలకు చెందిన పలువురు హీరోలు, దర్శక నిర్మాతలు హాజరయ్యారు. రక్షిత లావయ్యాక తెలుగు చిత్రాలు తగ్గిన కన్నడ చిత్రాల్లో మాత్రం నటిస్తుంది. పెళ్లయ్యాక నటనకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్న ఆలోచనకు వచ్చింది. తన మరిది అరుణ్ హీరోగా ఓ చిత్రాన్ని తీస్తుంది రక్షిత.


స్థాయి తగ్గితే నో



మర్డర్ చిత్రంలో దేహ ప్రదర్శనతో మగాళ్ల గుండెల్లో కొలువైన మల్లికా షెరావత్ మార్షల్ ఆర్ట్స్ వీరుడు జాకీ చాన్‌తో కలిసి నటించిన 'మిత్' చిత్రం ఇంకొన్ని హాలీవుడ్ అవకాశాలు తెచ్చిపెట్టింది. అన్‌వీల్డ్ అనే హాలీవుడ్ చిత్రంలో మల్లికకు కీలకపాత్ర దొరికింది. తీవ్రవాదం ఇతివృత్తంగా చేసుకొని దర్శకుడు విల్‌బేనర్‌మన్ ఈ చిత్రాన్ని తీస్తున్నారు. దీనిలో, ముస్లిం తీవ్రవాది పాత్రను మల్లికా షెరావత్ పోషిస్తుంది. ఈ చిత్రంలో ఆమెదే లీడింగ్‌రోల్. ఈ విషయమై మల్లిక మాట్లాడుతూ హాలీవుడ్ చిత్రాల్లో ఆఫర్ అనగానే ఏవి పడితే వాటిని ఒప్పుకోవడం లేదు. అది బాలీవుడ్ అయినా, హాలీవుడ్ అయినా ముందు నా క్యారెక్టర్ బావుండాలి. ఆ తర్వాతే ప్రాజెక్టుకు ఇంపార్టెన్స్ ఇస్తానంటుంది.

టెన్త్ విద్యార్థులకు ఎన్ని తిప్పలో?

పరీక్షలంటేనే విద్యార్థులు ఎంతో శ్రమ పడతారు. ఇక పదవ తరగతి పరీక్షలంటే ఎంతో ముఖ్యమైన పరీక్షలు. రేయింబవళ్లు కష్టపడి చదివిన చదువుకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను బాగా వ్రాసి మంచి మార్కులు తెచ్చుకొని వున్నత విద్యను అభ్యసించాలని కలలు కంటారు. దీనికోసం సర్వ సన్నద్ధమై విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుంటారు. అయితే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వచ్చిన చిక్కల్లా పరీక్షా కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు కల్పించక పోవడమే. దీనికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించక తప్పదు. సంవత్సరం మొత్తం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు నడుమ



పరీక్షా కేంద్రంలో టెన్త్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు.

క్రింద కూర్చోవడమే మేలు

కింద కూర్చొని పరీక్షలు రాయడమే మేలనిపిస్తోంది. దీనివల్ల ఎలాంటి ఇబ్బంది వుండదు. సౌకర్యాల పేరుతో ఏర్పాటు చేసే ఫర్నిచర్ వల్ల



అసౌకర్యమే తప్ప వుపయోగం లేదు. పరీక్షల సమయంలో అధికారులు ఎందుకు తగిన సౌకర్యాలు కల్పించలేక పోతున్నారో?

– తనూజ

విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు సంవత్సరం చివరిలో జరిగే ముఖ్యమైన పరీక్షలకు హాజరయ్యే టప్పుడు మాత్రం అష్టకష్టాలు పడుతున్నారు. కూర్చోనేందుకు కుర్చీలు, బెంచీలు లేని పరీక్ష కేంద్రాలు కొన్నయితే, మరికొన్ని కేంద్రాలు కుర్చీలు, బల్లలు వున్నా సౌకర్యంగా కూర్చొని పరీక్షలు వ్రాయలేక విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఇదేమి ఫర్నిచర్‌రా భగవంతుడా... దీనికంటే కింద కూర్చొని వ్రాయడమే మేలని పలువురు విద్యార్థులు భావిస్తున్నారంటే ప్రభుత్వం పరీక్షలకు హాజ

పరీక్ష వ్రాయడం కష్టంగా వుంది

నేలపై కూర్చొని మూడు గంటల పాటు పరీక్షలు రాయాలంటే చాలా కష్టంగా వుంది. సరిగ్గా మనసు పెట్టి పరీక్ష రాయలేక పోతున్నా సౌకర్యంగా



లేకపోవడంతో బాగా తెలిసిన సమాధానాలు వ్రాసేందుకు కూడా చాలా సమయం పడుతున్నది. కేటాయించిన నిర్ణీత సమయంలోగా పరీక్ష రాయాలంటే చాలా కష్టంగా వుంది

– సాయి

రయ్యే విద్యార్థులకు ఏ మేరకు సౌకర్యాలు కల్పించిందో అర్థం చేసుకోవచ్చు. ఏ ఏడాదికాయేడాది విద్యాశాఖ మంత్రులు, అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెబుతున్నా అవి కేవలం మాటల వరకే పరిమితమవుతున్నాయి తప్ప కార్యరూపం

జిల్లాలో 35వేల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు వ్రాస్తున్నారు. వీరి కోసం 176 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాని 70పైగా పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు నానా పాట్లు పడుతున్నారు.

దాల్చడం లేదు. ఈ సంవత్సరం జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లోనూ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో అసౌకర్యాలే స్వాగతం పలికాయి. మంచి మార్కులు సాధించాలన్న లక్ష్యంతో పరీక్ష రాసేందుకు వచ్చే విద్యార్థులు కుర్చీలు లేక పోవడం, వున్నా వ్రాసుకొనేందుకు వీలుగా లేకపోవడంతో చదివిన సబ్జెక్టును సరిగ్గా వ్రాయలేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవ

సౌకర్యాలు లేవు

కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొనేందుకు పరీక్షలకు సిద్ధమైనా సరిగ్గా కూర్చొని పరీక్షలు రాసేందుకు తగిన సౌకర్యాలు లేవు. చాలా ఇబ్బం



దిగా రాయాల్సి వస్తోంది. దీనివల్ల తెలిసిన సమాధానాలు సక్రమంగా రాసేందుకు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

– జ్యోతిక

త్సరం జిల్లాలో ముప్పయి ఐదువేల మందికి పైగా విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. వీరికోసం జిల్లా వ్యాప్తంగా నూట డెబ్బయ్ ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో డెబ్బయ్‌కు పైగా కేంద్రాల్లో ఫర్నిచర్ సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఫర్నిచర్ వున్నా సౌకర్యవంతంగా లేదు. సౌకర్యం కల్పించడంలోనూ అధికారులు విఫలమయ్యారు. మొత్తం మీద ఈ దఫా పదవ తరగతి పరీక్షలు అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నాయి.



టెన్త్ పరీక్షలు వ్రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు.

నగరంలోనూ, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అధికారులు హడావిడిగా అద్దెకు తెచ్చిన టేబుళ్లు, ప్లాస్టిక్ కుర్చీలను వేయడంతో అవి వ్రాయను ప్యాడ్ పెట్టగానే పడిపోతుండడంతో విద్యార్థులు పరీక్ష వ్రాయలేక విసుగెత్తి పోతున్నారు. దీనికంటే కింద కూర్చొని రాయడమే మేలంటూ పలువురు విద్యార్థులు కింద కూర్చొని రాస్తున్నారు. ఎండలకు దప్పికయితే తాగేందుకు మంచినీటి

సవరణ

జమీన్‌రైతు 16/3/2007 సంచిక 3వ పేజీలో ప్రచురితమైన కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వేలము మరియు టెండరు ప్రకటనలో పంచాయతీ కార్యదర్శి పేరు కె.బాలసుబ్రహ్మణ్యంకు బదులుగా పి.మహబూబ్ ఖాన్ అని పొరపాటున ప్రచురింపబడింది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం

మేనేజర్, జమీన్‌రైతు, నెల్లూరు.


సిటీ కేబుల్ సూపర్ తంబోల

జిల్లాకైరైతు

జమీన్‌రైతు, సిటీ కేబుల్ (ఎసిఎన్‌టివి ఛానల్)

సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు GEM ఛానల్‌లో సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!

ఫుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి



మూడు 'రో'లకు మూడు బహుమతులు
'టాప్ రో' విజేతకు సెల్‌ఫోన్
'మిడిల్ రో' విజేతకు ఇన్‌స్టెంట్ వాటర్ హీటర్
'బాటమ్ రో' విజేతకు గిఫ్ట్ ఓచర్

ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకనైపు వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే టిక్కెట్లు లభిస్తాయి.

కుర్చీలు ఏర్పాటు చేయాలి



పరీక్ష వ్రాసే వారికి అధికారులు తప్పని సరిగా కుర్చీలు ఏర్పాటు చేయాలి. కుర్చీలు, బెంచీలు వంటివి లేకుండా పరీక్షలు ఎలా రాస్తాం. స్కూల్స్‌లో బెంచీలపై సౌకర్యవంతంగా కూర్చొనేది అలవాటైన తర్వాత ప్రధానమైన పరీక్షలు నేలపై కూర్చొని వ్రాయాలంటే ఎంత ఇబ్బందిగా వుంటుందో పరీక్షలు వ్రాసే వాళ్లకే తెలుస్తుంది.

– వినయ్

జిల్లాకైరైతు
పాగతోట, నెల్లూరు - 524 001
చందా
సంవత్సరానికి రూ.200లు
విదేశాలకు రూ.1000లు
వివరములకు
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

చెంపదెబ్బ

4వ పేజీ కొరవ

మూడు జిల్లాలలోని ఎమ్మెల్యేలూ వారిని పట్టించుకోలేదు. కార్యకర్తలకు పనిచేయమనే ఆదేశాలు ఏ స్థాయి నుంచీ రాలేదు. ఒక్క ఎంఆర్‌సి రెడ్డి మాత్రం స్వశక్తితో కొంత మెరుగు అన్పించుకొన్నాడు.

స్వతంత్రులలో సిపిఎం చిత్తూరు జిల్లా మాజీ కార్యదర్శి, లోక్‌సత్తా అభ్యర్థి మాల్యాది ఒక్కడే రంగంలో వున్నానన్పించాడు. ఆయనకు వచ్చిన 11వేల ఓట్లు, ఆయన స్వంత వ్యక్తిత్వాన్ని అభిమానించేవారు వేసినవే.

ఈ పార్టీలు, అభ్యర్థుల వైఫల్యానికి కారణం – ఎన్నిక నిర్వహణలో చతికిలబడడమే. ఓటర్లను కలవలేక పోయారు వారు. బాలసుబ్రహ్మణ్యం విజయానికి కారణం కూడా అదే. ఆయన కాని, ఆయన తరపున సిపిఎం కార్యకర్తలు కాని, దాదాపు ప్రతి ఓటరునూ కలిశారు. పోలింగ్ రోజు ఓటు స్లిప్ అందజేశారు. బాలసుబ్రహ్మణ్యానికి పడిన ఓట్లలో అధిక భాగం తమను ఓటు అడిగాడన్న అభిమానమే. అయితే ఈ ఎన్నికకు ఆయన అన్నివిధాల అర్హుడు.

బాలసుబ్రహ్మణ్యం స్వగ్రామం చేజర్ల మండలం మాముడూరు. కలెక్టర్ శంకరన్ కాలంలో ఆయన తండ్రి సుబ్బరామయ్య ఆ గ్రామంలో పెద్ద భూపోరాటం చేశారట. ఎంఎ చదివి, టీచర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన బాలసుబ్రహ్మణ్యం – లెక్చరర్‌గా స్వచ్ఛంద పదవీ విరమణ చేశాడు. యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో పాతికేళ్లకు పైగా కీలక బాధ్యతలు నిర్వహించాడు. ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందింప జేయడానికి ఏర్పడిన జన విజ్ఞాన వేదిక స్థాపకులలో ఆయనొకరు. అక్షరదీపం, సారా నిషేదోద్యమాలను ముందుండి నడిపించారు, వాటికోసం పుస్తకాలు వ్రాశారు. ప్రజా ప్రతినిధి అంటే ఎట్లా వుండాలో ఆచరించి చూపుతానని హామీ ఇస్తున్నారు బాలసుబ్రహ్మణ్యం. ఆ మాట నిజం కావాలని ఆశిద్దాం!

ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై దాచూరి రామిరెడ్డి – ఉపాధ్యాయ ఉద్యమాలకు పితామహుడు. గత యాభై ఏళ్లుగా అదే వనిలో వున్నారాయన. 1958లో టీచర్‌గా వుద్యోగం వచ్చిన సంవత్సరమే ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గంలో సభ్యుడైనాడు. 1974లో యుటిఎఫ్ స్థాపనలో కీలక పాత్ర వహించాడు. ఇరవై ఐదేళ్ల పాటు దానికి అధ్యక్షుడిగా వ్యవహరించాడు. అఖిల భారత ఉపాధ్యాయ సంఘం రూపకల్పన సైతం రామిరెడ్డి సంకల్పమే.

సణుగుడు

4వ పేజీ కొరవ

కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించాడు. తగిన అంటే అర్థం అర్హత అన్నమాట. రాజకీయాలలో అర్హత ఎట్లా వస్తుంది? అసలు అర్హతకు ప్రాతిపదిక ఏమిటి? పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం, ప్రజలతో పరిచయాలు కల్గివుండడం, పలుకుబడి పెంచుకోవడం, ప్రజా ఉద్యమాలలో పాలు పంచుకోవడం వంటి వాటి ద్వారా అర్హత నిర్ణయం కావాలి. అయితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కార్యక్రమాలు, ఉద్యమాలు, ఎన్నికల ప్రచారం వంటి వాటిలో కేవలం రెడ్లు మాత్రమే పాల్గొంటున్నారా? ఇతర కులాల వారు, ముస్లిం మైనారిటీలు లేకుండా ఏ ఉద్యమాన్ని అయినా సఫలం చేయగల్గిందా ఎప్పుడైనా?

అసలు ఏ ప్రజా ఉద్యమంలోనూ ప్రమేయం లేకుండా, ప్రజలతో పోరాటున కూడా మాట్లాడి ఎరుగకుండా, పార్టీ టిక్కెట్, విమానం టిక్కెట్ ఒకేసారి కొనుగోలు చేసి ఎన్నికలలో నిలబడుతున్న వారెందరు లేరు? కాంగ్రెస్ పార్టీ అటువంటి వారికి ఎన్నిసార్లు, ఎన్ని పదవులకు అవకాశం ఇవ్వడం లేదు. కేవలం డబ్బు మాత్రమే అర్హత అనుకొన్న సందర్భాలలో సైతం, తతిమా వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదు కదా?

అర్హత అనేది అవకాశం ఇచ్చి చూస్తే, తెలుస్తుంది. అవకాశం లభించినప్పుడే ఎవడైనా తనను తాను నిరూపించుకోగల్గుతాడు. పైకి ఎదగగల్గుతాడు. అవకాశాలు ఇచ్చే ఉదారత్వం జిల్లాలో కొత్తగా నాయకత్వం స్వీకరిస్తున్న వారెవరిలోనూ లేకపోవడమే సమస్యకు మూల కారణం. కాంగ్రెస్ పెత్తనం చేస్తున్నవారు ఆత్మపరిశీలన చేసుకోవలసిన విషయమిది!

మింగేశారు

7వ పేజీ కొరవ

వెనక్కి పంపుతున్నారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, ఇందిరమ్మ పథకం సర్టిఫికేట్ల కోసం వచ్చే లబ్దిదారులు, విద్యార్థులు, పొదుపులక్ష్మి సభ్యులు, రైతులు అందరూ మండలంలో అధికారులు లేకపోవడంతో పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇదేమని ప్రశ్నిస్తే ఎమ్మార్వో అవిసీతిని బయటపెడితే ఇలానే ఇబ్బందులు ఎదుర్కోవాలని అధికారులు హెచ్చరిక ధోరణిలో మాట్లాడడంతో ప్రజలు అవాక్కవుతున్నారు. అవినీతి అధికారిని పట్టిస్తే తమ మండలానికి దక్కే ఫలితమిదా అని ప్రజలు ప్రశ్నించుకొంటున్నారు.

నాగచైతన్య

15వ పేజీ కొరవ

వారు గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రతిభ పోటీల్లోనూ ప్రథమ స్థానాన్ని సాధించి బంగారు పతకం కైవసం చేసుకొన్నాడు. అలాగే సైన్స్ ఒలంపియాడ్ పోటీల్లోనూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తన మేధస్సుతో అనేక అవార్డులు, మెమొంటోలు, సర్టిఫికేట్లను పొందడం జరిగింది. చైతన్య తల్లితండ్రులు విజయలక్ష్మి, రమణయ్యలు ఇరువురు ఉద్యోగులే. చిన్ననాటి నుంచే చైతన్యకు పోటీ పరీక్షలకు హాజరయ్యేలా తర్ఫీదునిచ్చి అతనిలో దాగివున్న ప్రతిభను వెలికితీశారు. తనను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దడంతో పాటు, అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి చైతన్య కృతజ్ఞతలు తెలిపాడు. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి దేశం గర్వించదగ్గ గొప్ప ఇంజినీర్‌గా పేరు, ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నదే తన అభిమతమని నాగచైతన్య చెప్పాడు. అతను అనుకున్న లక్ష్యాలను సాధించాలని మనం కూడా కోరుకుందాం.

పెద్దల కాటు

7వ పేజీ కొరవ

తుండడంతో పేదలు తమను ఆదుకొనే వారి కోసం దిక్కులు చూడాల్సి వస్తోంది. మండలంలో జరుగుతున్న అవినీతిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సి వుంది.



ట్రెజరీలో జోరుగా మార్చి క్లియరెన్స్ వసూళ్లు!

మార్చి నెల పూర్తి కావస్తుండంతో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందికి సంబంధించిన బిల్లులు మంజూరు కోసం జిల్లా ఖజానా కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ఫైళ్లు వస్తున్నాయి.

2006-07 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్ మొత్తం మార్చి నెలాఖరుకు ఖర్చు చేయాలి. ప్రయివేటు భవనాలలో వున్న ప్రభుత్వ కార్యాలయాల అద్దె, అధికారులు, సిబ్బంది టిఏ బిల్లులు, జీతాలకు సంబంధించి అన్ని బిల్లులు ఒకేసారి ట్రెజరీకి వచ్చేశాయి.

వీటి మంజూరీకి ట్రెజరీ అధికారులు, సిబ్బంది మామూళ్ల కోసం భారీగానే డిమాండ్ చేస్తున్నారు. బిల్లులు పాస్ చేసే ముందే నూటికి ఐదు శాతం వంతున మామూళ్లు తీసుకొంటున్నారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది బిల్లులకు సంబంధించి ముందుగా మామూళ్లు ముట్టచెప్పని శాఖ బిల్లులు ప్రక్కన పడేస్తున్నారు. ట్రెజరీకి అన్ని శాఖలకు సంబంధించిన బిల్లులు కుప్పతెప్పలుగా వచ్చాయి. బిల్లులు పాస్ చేయించుకోవడానికి ఈ కార్యాలయానికి వచ్చిన వుద్యోగులు టేబుళ్లపై పర్చి వున్న ఫైళ్లను చూసి హడలి పోతున్నారు.

అధికారులకు, సిబ్బందికి మామూళ్లు సమర్పించుకోకుంటే బిల్లులు పాస్ కావనే వుద్దేశంతో తప్పనిసరిగా సమర్పించుకొంటున్నారు. మామూళ్లు పుచ్చుకొంటున్న సిబ్బంది సక్రమంగా బిల్లులను పరిశీలించకుండా నగదు చెల్లింపు కోసం బ్యాంకులకు పంపుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలతో పాటు పోలీసులు సైతం బిల్లులు మంజూరు కోసం లంచాలివ్వడం విశేషం. గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖలకు చెందిన సిబ్బంది, కాంట్రాక్టర్లు బిల్లులు పాస్ చేయించుకునేందుకు ట్రెజరీ వద్దనే తిష్టవేసి వున్నారు.

జిల్లా ట్రెజరీ అధికారి నుంచి రబ్బర్ స్టాంపు వేసే అటెండరు వరకు చేతులు తడపనిదే ఇక్కడ పనులు కావడం లేదు. మార్చి నెల పూర్తి కానుండడంతో ముందుగానే బిల్లులు మంజూరు చేయించుకోవాలన్న పట్టుదలతో వివిధ శాఖలకు చెందిన వుద్యోగులు చందాలు వసూలు చేసి ట్రెజరీ అధికారులకు అందజేస్తున్నారు. ట్రెజరీ అధికారులకు మామూళ్లు సమర్పించడంలో హాస్టళ్ల వార్డెన్‌లు ముందంజలో వున్నారు. హాస్టల్ నిర్వహణకు బయట అప్పులు తెచ్చి పెట్టడంతో ఎలాగైనా బిల్లులు పాస్ కోసం సిబ్బంది అడిగినంత మొత్తం సమర్పించుకొంటున్నారు. అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు చేసినా నెల్లూరు ట్రెజరీ వుద్యోగుల తీరు మారక పోవడం శోచనీయం.



నెల్లూరు ఖజానాధికారి కార్యాలయంలో టేబుళ్లపై పేరుక పోయిన ఫైళ్లు

బాలప్రతిభ

పోటీ పరీక్షల్లో ఫస్ట్ నాగచైతన్య

చిన్ననాటి నుంచే ఆ అబ్బాయిలో పోటీతత్వం. ప్రతి పరీక్షలోనూ తానే మొదటి స్థానాన్ని పొందాలన్న పట్టుదల. పాఠశాలలో జరిగే క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మొదలు ప్రతి పోటీలోనూ పిల్లలందరితో కలిసి పాల్గొనడం, అందరికంటే ఎక్కువ మార్కులు పొంది ప్రథమునిగా నిలవాలన్నదే అతని అభిలాష. అతనే ఎ.ఎస్.నాగచైతన్య. నెల్లూరు హరనాథపురం రత్నం హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న నాగచైతన్య కాంపిటీటివ్ పరీక్షలు, ఇతర పోటీల్లో పాల్గొంటూ తన ప్రతిభ పాటవాలను చాటి చెబుతున్నాడు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన విశ్వభారతి ఫౌండేషన్ వారు రాష్ట్ర స్థాయిలో సర్ సి.వి.రామన్ యంగ్ సీనియస్ పేరిట పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమునిగా నిలిచి బంగారుపతకం కైవసం చేసుకొన్నాడు. ప్రముఖ నటులు కైకాల సత్యనారాయణ, మాజీ పార్లమెంటు సభ్యుడు ఎన్.రమణ చేతుల మీదుగా హైదరాబాద్‌లో బంగారు పతకాన్ని, మెమెంటోలను నాగచైతన్య అందుకొన్నాడు. ఇదొక్కటే కాదు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటే తప్పనిసరిగా బంగారుపతకం సాధించాల్సిందే అనే తీరులో నాగచైతన్య సాధన చేస్తాడు. హీవ్ ఫౌండేషన్

కొరవ 14వ పేజీలో



చైతన్యకు బహుమతినందిస్తున్న మాజీ ఎమ్మీ రమణ, నటులు సత్యనారాయణ, నాగబాబు

లక్ష కుంకుమార్చనతో భోగభాగ్యాలు

జగన్మాత, ఆదిపరాశక్తియైన శ్రీలలితా దేవిని పూజించినట్లయితే అన్ని బాధలు, దోషాలన్నీ తొలగి కుటుంబంలో సుఖశాంతులు కలుగుతాయని మహర్షుల వచనం. అంతటి ప్రశస్తమైన లలితాదేవిని కుంకుమతో పూజించినట్లయితే కలిగే శుభాలు అన్నీఇన్నీ కావు. నెల్లూరు దర్గామిట్టలో వెలసి వున్న శ్రీరాజరాజేశ్వరి దేవస్థానంలో ప్రతి సంవత్సరం మార్చి 6తేది శ్రీలలితాదేవికి ప్రీతికరమైన లక్ష కుంకుమార్చన చేస్తుంటారు. గత 32 ఏళ్లుగా శ్రీలలితా లక్ష కుంకుమార్చనలు ప్రతి ఏడాది నిర్విఘ్నంగా జరుగుతున్నాయి. ఈ పూజలో 108 మంది లలితాదేవిని లలిత సహస్ర నామాలతో, కుంకుమతో అర్చించడం జరుగుతుంది.

చతుర్భుజే చంద్రకళావసంతే
కుచోర్ధతే కుంకుమరాగశోనే
పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణ హస్తే
నమస్తే జగదేక మాతాః

అంటూ లలితాదేవిని కుంకుమతో పూజిస్తారు. శ్రీలలితా లక్ష కుంకుమార్చనకు ముందు విఘ్నేశ్వరుని పూజిస్తారు. అనంతరం పుణ్యాహవచనం, నవగ్రహ పూజ, అమ్మవారి కలశస్థాపన, షోదషోపచారాలు నిర్వహించి కుంకుమార్చనను ప్రారంభిస్తారు. అమ్మవారి పటాన్ని ముందుంచుకొని, దీపాన్ని వెలిగించి, లలితా సహస్రనామాన్ని పఠిస్తూ కుంకుమతోనూ, వివిధ రకాల పూలతోనూ పూజిస్తారు. లక్ష కుంకుమార్చన చేసినట్లయితే సౌభాగ్యం, సంతాన ప్రాప్తి కలుగుతాయి. మృత్యు భయాలు తొలగడం, విద్యార్థులకు విద్యాభివృద్ధితో పాటు దోష విముక్తి కలుగుతుందని రాజరాజేశ్వరి దేవస్థానం అర్చకులు రఘుస్వామి చెబుతున్నారు. అదేవిధంగా వివాహం కాని స్త్రీలకు వివాహం కావడం. మానసిక వ్యాధులు, కుటుంబ కలహాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయి. అంతటి మహత్మ్యం, శక్తిగల శ్రీలలితా లక్షకుంకుమార్చనలో పాల్గొని దంపతులు పూజలు చేసినట్లయితే ఆ కుటుంబాలు సుఖశాంతులు, భోగభాగ్యాలతో తులతూగుతాయని పండితుల అభిప్రాయం. శ్రీరాజరాజేశ్వరి దేవస్థానంలో జరిగే కుంకుమార్చనలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని రఘుస్వామి కోరుతున్నారు.

ఇహము - పరము



ఏదేశమేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం



జమీన్‌రైతు

పాఠకులకు
ప్రత్యేక కానుక

NIPPO
Radium Torch

డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక



తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్ చంద్రమోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు మదర్ థెరిస్సా హోంకు ఐస్క్రీం, మందులు అందజేసిన ఆ పార్టీ డాక్టర్స్ సెల్ నాయకులు డాక్టర్లు వెంకటరమణారెడ్డి, శివప్రసాద్, శిరీష శైలజ.

వ్యూహా వైఫల్యం - కెకె ఎందుకు చేశాడిది?

శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గాలలో అధికార అభ్యర్థులను నిల బెట్టక పోవడం పెద్ద తప్పని మథనపడుతున్నారు కాంగ్రెస్‌వాదులు. నామినేషన్ల సమయంలో చాలా మంది అభ్యర్థులు పిసిసి అధ్యక్షుడి వద్దకు వెళ్లి, మద్దతు ప్రకటన చేయమని కోరారు. కాని అందుకాయన ఒప్పుకోలేదు. కారణమూ చెప్ప లేదు. ఒక దశలో ముఖ్యమంత్రి పక్షంగా కెవిపి రామచంద్రరావు జోక్యం చేసుకొని, ఆలోచించ మని సూచించినా ససేమిరా అన్నాడు. గెల్చిన వారిని మన పార్టీలో చేర్చేసుకొందాం అన్నాడు. కాని తీరా ఎన్నికల ఫలితాలు వచ్చే సరికి, సిపిఎం, టిడిపి, టిఆర్ఎస్ అనుబంధాలు కల్గిన వారు మాత్రమే గెల్చారు. వారెవరూ కాంగ్రెస్‌లో చేరే వారు కాదు. దానితో పట్టభద్రులు, ఉపాధ్యాయుల నుంచి కాంగ్రెస్‌కు ప్రాతి నిథ్యమే లేకుండా పోయింది. 16స్థానాలను చేజేతులా ప్రతిపక్షానికి అప్పచెప్పి నట్లయ్యింది.

కె.కేశవరావుకు శాసనమండలి గురించి పూర్తి అవగాహన వుంది. గతంలో రెండుసార్లు పట్టభద్రుల నియోజక వర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచారాయన. ఆ ప్రాతిపదికనే మంత్రిత్వమూ పొందాడు. అంత అనుభవం వుండీ, పార్టీ అభ్యర్థులు లేని వ్యూహం ఎందుకు పన్నాడో తెలియదు. పార్టీ అభ్యర్థులను నిలబెట్టి, ఎమ్మెల్యే లందరినీ రంగంలోకి దింపి వుంటే, మూడు నాలుగు స్థానాలలో అయినా గెల్చే అవకాశం వుండేది. కాంగ్రెస్ పేరు చెప్తే చదువుకొన్న వాడెవడూ ఓటేయడన్న అనుమానం పిసిసి నేతకే కల్గడం వల్లనా, ఈ నిర్ణయం?

భూస్థాపితం

మొదటి పేజీ కొరవ

కూడా ఆయనతో గొంతు కలిపాడు. ఢిల్లీ పెద్దలైన ఎన్డీ తివారి, అర్జున్‌సింగ్ వంటి వారితో గోవర్ధనరెడ్డికి సన్నిహిత సంబంధాలున్నాయి. అందువల్ల ఆయన నేరుగా సోనియాగాంధీ వరకు వెళ్లి తన వాణి విన్పించగలరు. ఆ దృష్టితో చూసినప్పుడు ఆయన మాటలను తేలికగా తీసి వేయడానికి లేదన్నది పరిశీలకుల భావన. మంత్రి వర్గ విస్తరణ విషయం అటోఇటో తేలిపోతే, వీరితో కలిసి నడవడానికి కనీసం వంద మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా వున్నారని వినికిడి. ఒకరు ఇద్దరుగా అసమ్మతి గళం విన్పిస్తే, అణిచివేసే శక్తి ముఖ్యమంత్రికి వుంది. కానీ ఒకేసారి వంద మంది గొంతు విప్పితే నిభాయించుకోలేడన్నది నిజం.

పత్రికలలో వస్తున్న భూకుంభకోణాలపై స్వపక్షాలు చిన్నమాట మాట్లాడినా దాని ప్రభావం ప్రజలలో బలంగా వుంటుంది. ఈ కుంభకోణాలను నిర్ధారించినట్లు అవుతుంది. ప్రతిపక్షం వెయ్యి ఆందోళనలు చేయడం కంటే, సొంత పార్టీ వాడు ఒక్క ప్రకటన చేస్తే రాజకీయంగా జరిగే నష్టం ఎక్కువ. కానీ, తన ఎమ్మెల్యేలెవరికీ అంత ధైర్యం లేదనీ ధీమాతో వున్నాడు ముఖ్యమంత్రి. పత్రికా వార్తలను ప్రజలు విశ్వసించరన్నది ఆయన నమ్మకం.

రత్నం ఐ.ఐ.టి. స్కూల

హరనాథపురం, లక్ష్మీపురం, నెల్లూరు

ఉజ్వల భవిష్యత్తే మీ పిల్లల లక్ష్యం అయితే... ఆ సోపానానికి తాలిమెట్టు

"రత్నం" మే.... మీ పిల్లల ఆశయ సాధనకు సంక్షిప్త రూపమే

మా ఐ.ఐ.టి. ఫౌండేషన్ ప్రోగ్రామ్

2007 - 08 విద్యా సంవత్సరము నుండి మా హరనాథపురం మరియు లక్ష్మీపురం స్కూల్స్ నందు అకడమిక్స్‌తో పాటు ఐ.ఐ.టి. ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను 6, 7, 8, 9 మరియు 10వ తరగతులకు ప్రవేశపెడుతున్నామని సగర్వముగా తెలియజేస్తున్నాము.

ఈ ప్రోగ్రామ్ నందలి విశిష్టతలు

- State, CBSE, ICSE సిలబస్‌ను సంక్షిప్తపరచి ప్రణాళికాబద్ధమైన విద్యా ప్రణాళిక.
- 6వ తరగతి నుండి జాతీయ స్థాయి పరీక్షలపై అవగాహన మరియు విశ్లేషణాత్మక విద్యాబోధన.
- IIT, AIEEE, EAMCET విద్యాబోధనలో అపార అనుభవం గడించిన లెక్చరర్లచే విద్యాబోధన.
- Maths, Physics, Natural Science లపై పటిష్టమైన విద్యాబోధన.
- అకడమిక్ మరియు ఐ.ఐ.టి.లకు ప్రత్యేకమైన బోధనా తరగతులు.
- విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించే వాతావరణములో క్లాసుల నిర్వహణ.
- వారాంతపు పరీక్షలు మరియు కౌన్సిలింగ్, సబ్జెక్టు వారి అనాలసిస్ మరియు డౌట్స్ క్లారిఫికేషన్.
- ఆధునిక, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాబోధన.

రత్నం టాలెంట్ టెస్ట్ 2007 - 08

★ 6 నుండి 10వ తరగతులకు 22-04-2007న టాలెంట్ టెస్ట్ నిర్వహించబడును.

అప్లికేషన్స్ / అడ్మిషన్ల వివరములకు

రత్నం హైస్కూల్, హరనాథపురం, నెల్లూరు. 0861 - 6451558, 98669 65577, 92464 33466

రత్నం హైస్కూల్, లక్ష్మీపురం, నెల్లూరు. 0861 - 6596342, 92464 33661



శ్రీ P.T. రామానుజం

(P.T.G గ్రూప్ అధినేత)

దశాహస్ను

అబ్దేऽస్మిన్ వ్యయనామకే దినకరే మీనం గతే పాండరే
పక్షే పఞ్చమిసంయుతే భృగుదినే కృత్తికాతారయుక్తే ।
శ్రీవత్సాన్వయవారిధేర్హిమకరో రామానుజార్యస్సుధీః
దివ్యం విష్ణుపదం గురోర్ముదలియాణ్డారవ్యస్య దృష్టచా యయౌ ।।
వ్యయవర్షే మీనశుక్లపఞ్చమ్యాం భృగువాసరే ।
రామానుజో వత్సవంశ్యః స్వాచార్యచరణావగాత్ ।

మా తండ్రి గారు

శ్రీ P.T. రామానుజం

(P.T.G గ్రూప్ అధినేత)

తే 23-3-07 దిన స్వర్గస్తులైనారు.

దశాహస్ను

తే 1-4-07 ది ఆదివారం, నెం.58, తేరువీధి, ట్రిప్లికేన్, చెన్నై - 05 (శ్రీ పార్థసారథి స్వామి గుడిప్రక్కన) మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియపరచడమైనది.

ఇట్లు

P.T. వాసు & బ్రదర్స్

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.